www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
06.01.2024
సంపుటి:2 సంచిక:77

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# అన్నీ భూకబ్జాలే!

## ప్రజాభవన్‌లో వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు

- ప్రజాప్రతినిధులపైనే ఎక్కువగా కంప్లైంట్లు
- ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావుపై ఆరోపణలు
- వారికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు
- పటాన్‌చెరులో 200 ఎకరాల కబ్జాకు గత పాలకులు స్కెచ్
- సమస్యలు పరిష్కరించాలని అధికారులకు బాధితుల మొర

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రజావాణిలో భూవివాదాలకు సంబంధించి అంశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులపై బాధితులు కంప్లైంట్స్ చేస్తుండడం హాట్‌టాపిక్‌గా మారుతోంది. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణి కార్యక్రమం సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది.

ప్రజావాణిలో తమ సమస్యలు చెప్పుకోవడానికి తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ప్రజలు, బాధితులు తరలి వస్తున్నారు. అయితే.. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా 'ప్రజావాణి' కి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం వస్తున్న దరఖాస్తుల సంఖ్య తగ్గింది. కానీ.. భూకబ్జాలపై ఫిర్యాదులు మాత్రం వెల్లువెత్తుతూనే ఉన్నాయి. అందులోనూ రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులే భూ కబ్జాలకు పాల్పడినట్లు కంప్లైంట్లతో బాధితులు ప్రజావాణికి క్యూకడుతున్నారు. ఎప్పటిలాగానే.. ప్రతి వారం వచ్చినట్లే పలువురు భూకబ్జా బాధితులు

..మిగతా 2 లో

# యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ!

- రూపకల్పనకు రేవంత్ రెడ్డి సర్కార్ వ్యూహం
- యూపీఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్‌సోనీతో భేటీ
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి గంటన్నర పాటు చర్చ
- స్కైవేలు కట్టేందుకు రక్షణ శాఖ భూములు ఇవ్వండి
- కేంద్ర మంత్రి రాజ్ నాథ్‌సింగ్‌ను కోరిన సీఎం, ఉత్తమ్
- 15 వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలి
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతి
- ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన..



> యూపీఎస్సీ పారదర్శకత పాటిస్తోందని, అవినీతి మరక అంటలేదని, ఇంత సుదీర్ఘకాలంగా ఎంతో సమర్థంగా యూపీఎస్సీ పని చేస్తున్న తీరుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. తెలంగాణలో నియామక ప్రక్రియలో కొత్త విధానాలు, పద్ధతులు పాటించాలనుకుంటున్నట్లు సీఎం తెలిపారు. ఢిల్లీ పర్యటనలో రెండో రోజు శుక్రవారం రేవంత్ బిజీ.. బిజీగా గడిపారు. యూపీఎస్సీ చైర్మన్, కార్యదర్శిలతో సుదీర్ఘంగా భేటీ అయి టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన అంశంపై చర్చించారు. హైదరాబాద్‌లో రక్షణ శాఖ భూముల బదలాయింపుపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావల్సిన నిధులపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి చర్చించారు. రాత్రి ఆయన న్యూ ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. స్పందించిన యూపీఎస్సీ చైర్మన్ యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామకాల ప్రక్రియపై దృష్టి సారించడం అభినందనీయమన్నారు.

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు (యూపీఎస్సీ) సుమారు వందేళ్ల చరిత్ర ఉంది.. సుదీర్ఘ చరిత్రతో పాటు నిర్దిష్ట కాలపరిమితిలోనే నోటిఫికేషన్, పరీక్షలు, ఇంటర్వ్యూల నిర్వహణ, నియామక ప్రక్రియను చేపట్టడం.. అన్నింటా పారదర్శకత పాటిస్తోంది. ఈ విషయంలో మేం యూపీఎస్సీకి అభినందనలు తెలుపుతున్నాం. టీఎస్‌పీఎస్సీని ఆ విధంగానే రూపొందించాలని తాము నిర్ణయించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి యూపీఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్ సోనికి తెలిపారు. న్యూ ఢిల్లీలోని యూపీఎస్సీ ఆఫీస్‌లో యూపీఎస్సీ చైర్మన్ డాక్టర్ మనోజ్ సోని, కార్యదర్శి శశిరంజన్ కుమార్‌లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ఇరిగేషన్‌మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన, యూపీఎస్సీ పని తీరుపై సుమారు గంటన్నర పాటు వారు చర్చించారు.యూపీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకంలో రాజకీయ ప్రమేయం ఉండదని, సమర్థత ఆధారంగా ఎంపిక ఉంటుందని తెలిపారు. తాము 2024 డిసెంబరు నాటికి రెండు లక్షల ఉద్యోగ నియామకాలు చేపట్టాలని భావిస్తున్నామని, ఇందుకు టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి, మంత్రి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వం టీఎస్ పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకాన్ని రాజకీయం చేసి, దానినో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిందన్నారు. ఫలితంగా పేపర్ లీకులు, నోటిఫికేషన్ల జారీ, పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి ఓ ప్రహసనంగా మారిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్థతతో నియామకాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చోటు చేసుకుందన్నారు.

తమ రాజకీయ ప్రమేయం లేకుండా చైర్మన్ సభ్యుల నియామకం చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. టీఎస్‌పీఎస్సీలో అవకతవలకు తావులేకుండా సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమిస్తామని వివరించారు. స్పందించిన యూపీఎస్సీ చైర్మన్ టీఎస్‌పీఎస్సీని యూపీఎస్సీ తరహాలో తీర్చిదిద్దాలనుకుంటున్నందున టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌తో పాటు సభ్యులకు తాము శిక్షణ ఇస్తామని, సచివాలయ సిబ్బందికి అవగాహన తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ఓఎస్డీ అజిత్ రెడ్డి, టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ పాల్గొన్నారు.

**రక్షణ శాఖ భూములను బదలాయించండి**

హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని


..మిగతా 2 లో



# కరోనా డేంజర్ బెల్స్..

- గడిచిన 24 గంటల్లో 12 మంది మృతి

..మిగతా 2 లో



# రక్త సిక్తం

- బాలానగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- ఆగి ఉన్న ఆటో, బైకును ఢీకొట్టిన డీసీఎం
- ఆరుగురు దుర్మరణం.. ఇద్దరి పరిస్థితి విషమం
- మృతులు మోతి ఘనాపూర్ కు చెందిన వారు
- సంత దినం కావడంతో భారీగా ట్రాఫిక్‌జామ్

# బావ బామ్మర్దులు ఇద్దరూ జోగడు.. బాగడు

- టైమ్‌బాగాలేక ఓడిపోయాను కానీ..
- లేకపోతే కేటీఆర్, హరీశ్‌లను ఆడుకునేటోణ్ణి
- సోనియా గాంధీ కాళ్లు మొక్కింది మరిచారా?
- కాంగ్రెస్‌తెలంగాణకు ఏం చేసిందో అప్పుడు తెలియదా?
- కాంగ్రెస్‌సీనియర్‌నేత జగ్గారెడ్డి ఫైర్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించారని, 'కేటీఆర్.. హరీశ్ బస్సులో తిరగరు.. వాళ్లంతా బెంజ్ కార్ల లో తిరుగుతారు కాబట్టి వాళ్లకు ఆర్టీసీ బస్సు తెలియదు' అని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'అసెంబ్లీలో కేటీఆర్.. హరీశ్‌రెచ్చిపోతున్నారు అని, నేను సభలో ఉంటే హరీశ్..కేటీఆర్ ని

..మిగతా 2 లో




# ఎక్కడ చూసినా పోలీసులే..!

- నగరంలో పెరిగిన పోలీసు బందోబస్త్..
- హైసెక్యూరిటీ జోన్లను పెంచిన కొత్త ప్రభుత్వం
- గత ప్రభుత్వంలో రెండే హై సెక్యూరిటీ జోన్లు
- ఈ ప్రభుత్వంలో 8కి చేరిన జోన్ల సంఖ్య
- అసెంబ్లీకి హై సెక్యూరిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

..మిగతా 2 లో






# బీఆర్ఎస్ లీడర్ల మధ్య వార్

- మహేందర్ రెడ్డి వర్సెస్ రోహిత్ రెడ్డి
- అనుచరుల నినాదాలు ... సర్దిచెప్పిన హరీశ్ రావు

# ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా షర్మిల?

- బాధ్యతలపై క్లారిటీ ఇచ్చిన కాంగ్రెస్ హైకమాండ్
- కాంగ్రెస్‌పెద్దలు కేసీ వేణుగోపాల, ఖర్గేతో షర్మిల భేటీ
- ఏపీ పీసీసీ బాధ్యతలు తీసుకోవాలని షర్మిలను కోరిన నేతలు
- తెలంగాణలో ప్రాధాన్యమివ్వాలని అడిగినట్లు సమాచారం
- ఆఖరికి ఏ బాధ్యతలైనా రెడీ అని సమాధానమిచ్చిన షర్మిల
- కాంగ్రెస్ లో భారీగా చేరేందుకు సిద్ధమవుతున్న అసంతృప్తులు



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఏపీలో కాంగ్రెస్ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. కర్ణాటక, తెలంగాణ తరువాత ఇప్పుడు ఏపీ పైన ఫోకస్ చేసింది. షర్మిల ఎంట్రీతో ఎన్నికల వేళ పార్టీలో చేరికల గురించి మంత్రాంగం ప్రారంభించింది. పార్టీ ఓట్ షేర్ పెంచుకొనే వ్యూహాలను అమలు చేస్తోంది. షర్మిలకు అప్పగించే బాధ్యతల పైన ఖర్గే క్లారిటీ ఇచ్చారు. అదే విధంగా షర్మిల వచ్చే ఎన్నికల్లో పోటీ పైన దాదాపు నిర్ణయానికి వచ్చారు. ఇక, పార్టీలో చేరేవారి జాబితా సిద్ధమైనట్లు తెలుస్తోంది.

**ఏపీలో కాంగ్రెస్ కార్యాచరణ**

ఏపీలో కాంగ్రెస్ తమ కార్యాచరణ ప్రారంభించింది. వైఎస్సార్ ను ఓన్ చేసుకొనే ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రచారం మొదలు పెట్టింది. ఇక ఫొటో మీద 'మొన్న.. నిన్న.. నేడు' అని ఉండగా మొదటి చిత్రంలో వైసీపీ ప్రచార లోగోలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫొటో సంపూర్ణంగా కనిపించింది. ఇక రెండవ చిత్రంలో సీఎం జగన్ ఫొటో వెనుకాల రాజశేఖర్ రెడ్డి కనిపించారు. చివరిదైన

..మిగతా 2 లో

# యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ!

**మొదటిపేజీ తరువాయి**

రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం కలిశారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

ఆ భాగంలో మినహా స్కైవే నిర్మాణం పూర్తి కావస్తున్నందున ఆ భూమిని వెంటనే బదిలీ చేయాలని కోరారు. అందుకు రక్షణ శాఖ మంత్రి సుముఖత వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్‌రామగుండం ను కలిపే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగు రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని దానిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

నాగ్‌పూర్ హైవే (ఎన్‌హెచ్ 44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర ప్రతిపాదించామని, అందులో 12.68 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి, నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలకు, భవిష్యత్తులో డబుల్ డెక్కర్ (మెట్రో కోసం) కారిడార్, ఇతర నిర్మాణాలకు మొత్తంగా 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు రక్షణ శాఖ మంత్రి సానుకూల స్పందన వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ఓఎస్డీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

**నిధులు విడుదల చేయండి**

తెలంగాణకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కింద 2019-20, 2021-22 నుంచి 2023-24 వరకు సంవత్సరానికి రూ.450 కోట్ల చొప్పున విడుదల చేయాల్సిన రూ.1800 కోట్లు విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీలోని ఆమె కార్యాలయంలో కలిశారు. 15వ ఆర్థిక సంఘం నుంచి తెలంగాణకు రావల్సిన రూ.2,233.54 కోట్లు త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ఓఎస్డీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

**రెండు రోజులు ఢిల్లీలో బిజీబిజీగా ముఖ్యమంత్రి..**

గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి న్యూ ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు బిజీబిజీగా గడిపారు. తొలి రోజు రాష్ట్ర పునర్విభజన చట్టం సమస్యలపై చర్చించేందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పన కోసం జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను, హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం కేంద్ర గృహనిర్మాణ పట్టణాభివృద్ధి శాఖల మంత్రి హర్‌దీప్‌సింగ్ పురీతో భేటీ అయ్యారు.



# అన్నీ భూకబ్జాలే!

**మొదటిపేజీ తరువాయి**

శుక్రవారం ప్రజాభవన్‌కు తరలివచ్చారు. ఈ సారి ఏకంగా.. మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, మాజీ మంత్రి మల్లారెడ్డిపై పలువురు బాధితులు భూకబ్జా ఆరోపణలు చేశారు. ప్రేమ్‌సాగర్‌రావు, మల్లారెడ్డి.. తమ భూములను కబ్జా చేశారంటూ బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. పెద్ద ఎత్తున ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. ప్రజాభవన్ ముందు ఆయా నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇక.. పటాన్‌చెరు పరిధిలో 1,300 మందికి సంబంధించిన 200 ఎకరాలపై గత ప్రభుత్వ పెద్దలు కన్నేశారని ప్రజావాణిలో కొందరు స్థానికులు ఫిర్యాదు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్తగా అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే బీసీల్లోంచి 26 కులాలను ప్రభుత్వం తీసి వేసిందని ఆయా కుల సంఘాల నేతలు కంప్లైంట్ చేశారు. అటు.. 317 జీవో కారణంగా తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు టీచర్లు ప్రజావాణిలో అధికారులకు మొర పెట్టుకున్నారు. మొత్తంగా.. ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు.. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఎక్కడ చూసినా పోలీసులే..!

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

పోలీసులు మరోవైపు డిమాండ్ల సాధికారత కోసం ధర్నాలు చేసేందుకు ఆందోళనకారులు గన్ పార్క్ వద్దకు వచ్చే అవకాశం ఉన్నందున అసెంబ్లీని కూడా హై సెక్యూరిటీ జోన్ గా పోలీసులు నిరంతరం గస్తీలో ఉంటున్నారు. అంతేకాకుండా గాంధీభవన్ , ధర్నా చౌక్ వద్ద ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. గతంలో ప్రగతి భవన్ , సెక్రటేరియట్‌వద్ద ఎక్కువగా పోలీస్ బందోబస్తు కనిపించేది కానీ ఇప్పుడు చాలా ప్లేసుల లో బందోబస్త్‌లను ప్రభుత్వం పెంచుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో నగరం లో పలు ప్రదేశాలు హై సెక్యూరిటీ జోన్లు గా మారాయి. గత ప్రభుత్వంలో రెండు ప్రదేశాలు మాత్రమే సెక్యూరిటీ జోన్లు గా ఉండేవి. ఇప్పుడు అవి కాస్త ఎక్కువ అయ్యాయి. దీంతో ఎక్కడ చూసినా పోలీస్ భద్రత కనిపిస్తుంది. సీఎం రేవంత్ నివాసం, సచివాలయం, ప్రజాభవన్, గాంధీ భవన్, ధర్నా చౌక్, అసెంబ్లీ ఇవే ప్రస్తుతం పోలీసుల భారీ బందో బస్తు చేసిన ప్రదేశాలు. సీఎం తన నివాసం నుంచి సెక్రటేరియట్, గాంధీ భవన్ ఎటు వెళ్లాలి అన్నా భద్రత ముఖ్యం. దీంతో వచ్చి పోయి ప్రతి రూట్ ను పోలీసులు తమ అధీనం లోకి తీసుకుంటున్నారు. ఓ వైపు జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసం వద్ద నిరంతరం సెక్యూరిటీ తో పాటు వెళ్లేవరకు సీఎం ఎటు వెళ్లిన భద్రత ఉంటుంది.

ప్రతి రోజు సీఎం తో సహా మంత్రులు సచివాలయం వద్దకు రావడం తో అక్కడ కూడా సుమారు 200పైగా పోలీసులు పహారాలో ఉంటున్నారు. సచివాలయంలో పరిధి లోనే హుస్సేన్ సాగర్, లుంబిని పార్క్, అమరవీరుల స్థూపం లాంటి ప్రదేశాలు ఉండటం తో చాలా మంది ప్రర్యటకులు అక్కడకి వస్తూ ఉంటారు. అదే సమయం లో సచివాలయంలో సీఎం తో సహా మంత్రులు ఉండటం తో భారీ భద్రత ప్రతి రోజు కనిపిస్తూ ఉంటుంది.ఇక్కడ నిరంతరం పోలీసులగా నిఘా ఉంటుంది.

సచివాలయం తరువాత ప్రజాభవన్.. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రజా భవన్ ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. దింతో సుదూర ప్రాంతాల నుండి వివిధ రకాల సమస్యలతో ప్రజా భవన్ కు ప్రజలు తరలిరావడం తో ప్రతి మంగళ శుక్రవారాలలో ప్రజాభవన్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హై సెక్యూరిటీ ని కలిపిస్తున్నారు పోలీసులు. అక్కడే తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నివాసం కూడా ఉండడంతో మరింత ఫోకస్ గా ప్రజాభవన్ ఉంటుంది. దీంతో పోలీసులు ప్రజా దర్బార్ లేని సమయంలో కూడా సెక్యూరిటీ జోన్ గా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇక మరోవైపు అసెంబ్లీ వద్దకు మంత్రులు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు రావడంతో మూడంచెల భద్రతను అసెంబ్లీ ప్రాంగణంలో ఉంచుతున్నారు. పోలీసులు మరోవైపు డిమాండ్ల సాధికారత కోసం ధర్నాలు చేసేందుకు ఆందోళకారులు గన్ పార్క్ వద్దకు వచ్చే అవకాశం ఉన్నందున అసెంబ్లీని కూడా హై సెక్యూరిటీ జోన్ గా పోలీసులు నిరంతరం గస్తీ లో ఉంటున్నారు.. అంతేకాకుండా గాంధీభవన్ , ధర్నా చౌక్ వద్ద ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. గతంలో కేవలం ప్రగతి భవన్ మరియు సచివాలయం వద్ద ఎక్కువగా పోలీస్ బందోబస్తు కనిపించేది కానీ ఇప్పుడు తదితర ప్లేసులు హై సెక్రెటరీ జోన్లుగా మారడంతో ఎక్కడ చూసినా పోలీసుల భద్రత కనిపిస్తోంది.

# ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా షర్మిల?

**మొదటిపేజీ తరువాయి**

మూడో చిత్రంలో రాజశేఖర్ రెడ్డి ముఖం ఎక్కడా కనిపించలేదు. ప్రచార చిత్రం మధ్యలో వైఎస్ జగన్ ఫొటో మాత్రమే కనిపించింది. షర్మిల కాంగ్రెస్‌లో చేరిక నేపథ్యంలో షేర్ చేసిన ఈ ఫొటో రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

**షర్మిలకు మార్గనిర్దేశం**

మరో వైపు ఢిల్లీలో మకాం వేసిన షర్మిల శుక్రవారం ఉదయం పార్టీ ముఖ్య నేత కేసీ వేణుగోపాల్ లో సమావేశమయ్యారు. పార్టీలో తన పాత్ర.. బాధ్యతల పైన చర్చించారు. ఈ సమయంలో పీసీసీ పగ్గాలు స్వీకరించేందుకు సిద్ధమేనా? అని వేణుగోపాల్ ప్రశ్నించినట్లు సమాచారం. తెలంగాణలోనూ తనకు ప్రాధాన్యం ఉండేలా చూడాలని షర్మిల కోరినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని షర్మిలకు వేణుగోపాల్ సూచించినట్లు సమాచారం. ఆ తరువాత అధినేత ఖర్గే తోనూ షర్మిల సమావేశమయ్యారు. ఆ సమావేశానికి పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ కూడా హాజరయ్యారు. పార్టీ ఏ బాధ్యతలు ఇచ్చినా స్వీకరించేందుకు సిద్ధమని షర్మిల స్పష్టం చేశారని తెలిసింది. దీంతో షర్మిలకు ఏపీ కేంద్రంగానే కీలక బాధ్యతలు ఇవ్వాలని భావిస్తున్నామని.. మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఖర్గే చెప్పినట్లు సమాచారం.

**ఏపీ కాంగ్రెస్ లో చేరికలు**

ఇటు పార్టీలో చేరికల పైన ఖర్గేతో సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నెల 8న పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ విజయవాడ రానున్నారు. పార్టీ నేతలతో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొనాలని షర్మిలకు సూచించారు. ఇక.. పార్టీలో చేరికలను ఆహ్వానించాలని స్పష్టం చేశారు. ఠాగూర్ సమక్షంలో వైసీపీకి రాజీనామా చేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కేతో పాటుగా గతంలో వైఎస్ హాయంలో మంత్రులుగా పని చేసిన మరో ముగ్గురు పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. విశాఖ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, కడప జిల్లా నేత, అనంతపురం జిల్లా నుంచి మంత్రిగా పని చేసి కాంగ్రెస్ బాధ్యతలు నిర్వహించిన మరో నేత పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. దీంతో, షర్మిలకు ఖరారు చేసే బాధ్యతలు.. భవిష్యత్ అడుగుల పైన రాజకీయంగా చర్చ సాగుతోంది.

**హైదరాబాద్‌చేరుకున్న షర్మిల**

కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. ఆమె ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి రాగా... కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. బుధవారం ఢిల్లీకి చేరుకున్న వైఎస్ షర్మిల.. గురువారం రోజున ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో... పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... పార్టీ హైకమాండ్ తనకు ఏ బాధ్యత అప్పగించినా నెరవేరుస్తానని మళ్లోసారి స్పష్టం చేశారు.

**పొత్తులో భాగంగా..**

ఇటు తెలుగుదేశం పార్టీ, అటు వైసీపీలో టిక్కెట్లు రాని వారు కూడా కాంగ్రెస్ వైపు చూసే అవకాశముందని తెలుస్తోంది. కాంగ్రెస్‌కు ఒక అడ్వాంటేజీ ఉంది. సింబల్ గుర్తును ప్రత్యేకంగా ప్రజలకు పరిచయం చేయనక్కరలేదు. టీడీపీ, జనసేన పొత్తు కుదిరితే అనేక ముఖ్యమైన నేతల తమ నియోజకవర్గాలను కోల్పోయే అవకాశముంది. త్యాగాలకు సిద్ధంగా ఉండాలని ఇప్పటికే చంద్రబాబు నేతలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అయితే తమకు బెటర్ ఆప్షన్ గా నేతలు భావిస్తున్నారు. టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థి, వైసీపీ అభ్యర్థి మధ్య తాము ఎన్నికల బరిలోకి దిగితే గెలుపు సులువుగా దక్కుతుందని అంచనా వేసుకుంటున్నారు.

**టిక్కెట్ దక్కని వారు..**

వైసీపీలోనూ టిక్కెట్ దక్కని వారు కూడా ఇదే ప్రయత్నంలో ఉంటారని తెలిసింది. ఎవరూ తమ నియోజకవర్గానికి దూరంగా ఉండాలని భావించడం లేదు. పొత్తులతో తమను నియోజకవర్గానికి దూరం చేస్తే తాము లైఫ్ టైం నష్టపోతామని నేతలు భావించి వారు కాంగ్రెస్ లోకి వెళ్లి అయినా తమ అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. పోటీ చేసి ఓడిపోవడం వేరు.. అసలు పోటీలో ఉండకుండా ఉండటం వేరు. రెండింటికీ తేడా చాలా ఉంది. రాజకీయ నేతలు పోటీకి దూరంగా ఉన్నారంటే జనంతో పాటు క్యాడర్ కూడా తమను మర్చిపోయే అవకాశముంటుంది. అందుకే ఫలితాల తర్వాత అధికార పార్టీలోకి వచ్చే వీలు ఎటూ ఉంటుంది కాబట్టి కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికే ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు.

**కమ్యూనిస్టులు కూడా..**

దీంతో మరో టాక్ కూడా వినపడుతుంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కలసి పోటీ చేస్తే ఏపీలో కాంగ్రెస్, కమ్యునిస్టులు కలసి పోటీ చేయనున్నాయి. అది కూడా కొంత అడ్వాంటేజీగా కొందరు భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలినా, చీలికపోయినా తమ రాజకీయ భవిష్యత్ ను నాశనం చేసుకునే పరిస్థితి ఉండదు. అందుకే కాంగ్రెస్ కు ఈసారి అభ్యర్థుల కొరత ఉండదన్న లెక్క వినపడుతుంది. షర్మిల కాంగ్రెస్ లో పూర్తి స్థాయి బాధ్యతలను స్వీకరించిన తర్వాత ముఖ్యమైన నేతలంతా పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే కొందరు నేతలు షర్మిలతో టచ్ లోకి వచ్చినట్లు చెబుతున్నారు. మొత్తం మీద పదేళ్ల తర్వాత ఏపీ కాంగ్రెస్ కు అభ్యర్థుల పరంగా మాత్రం ఈ ఎన్నికల్లో ఇబ్బంది ఉండదన్నది విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది.

**మారుతున్న రాజకీయ సమీకరణాలు**

వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు చకా చకా మారుతున్నాయి. ఎక్కువ మంది పాత నేతలు కాంగ్రెస్ లోకి తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రులుగా పనిచేసిన వారిలో కొందరు ఇప్పటికే కాంగ్రెస్ లోకి వస్తామని సంకేతాలను పంపుతున్నారట. అందులో కొణతాల రామకృష్ణ కూడా ఉన్నారని చెబుతున్నారు. కొణతాల రామకృష్ణతో పాటు మరో తొమ్మిది మంది మాజీ మంత్రుల వరకూ కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధం అవుతున్నారని ప్రచారం జరుగుతుంది. అయితే ఈ ప్రచారంలో నిజానిజాలు ఎలా ఉన్నప్పటికీ కాంగ్రెస్ లో కావాల్సినంత స్పేస్ ఉండటంతో దానివైపు ఎక్కువ మంది మొగ్గు చూపుతారని తెలిసింది.

# రక్త సిక్తం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న ఆటోతో పాటు బైక్‌ను డీసీఎం వెహికల్‌ఓవర్‌స్పీడ్‌తో ఢీ కొట్టడంతో సంఘటనా స్థలంలోనే ఆరుగురు చనిపోయారు. ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక బాలిక ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. అయితే ఈ ప్రమాదానికి కారణమైన డీసీఎం వెహికల్ కు మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. మృతులు మోతి ఘనపూర్ పరిధిలోని తండాల వాసులుగా పోలీసులు గుర్తించారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదంపై స్థానికుల ఆందోళనకు దిగారు. పోలీసుల వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన బాలానగర్‌లో శుక్రవారం వారాంతపు సంత కావడంతో తండాల నుంచి గిరిజనులు భారీగా సంఖ్యలో తరలి వచ్చారు. కూరగాయలు, ఇతర వస్తువులు కొనుగోలు చేసి ఆటోలో తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మృతులు బాలానగర్ మండలంలోని మేడిగడ్డ తండా, నందారం, బీబీనగర్ తండా వాసులుగా గుర్తించారు. దీంతో స్థానికులు జాతీయ రహదారి 44పై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ ప్రమాదంతో భారీగా ట్రాఫిక్‌జామ్‌అయ్యింది. 4 కిలో మీటర్ల మేర వెహికల్స్ నిలిచిపోయాయి. ఈ ప్రమాదంపై పోలీసులు రంగంలోకి దిగి పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. తప్పు ఎవరిది.. ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నారు. ముందు ట్రాఫిక్ ను కంట్రోల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయాలపాలైన బాధితులను ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**టిప్పర్‌లారీ, స్కూటీ ఢీకొని.. తండ్రీ కొడుకులు..**

ఎల్బీ నగర్ నియోజకవర్గంలోని నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. టిప్పర్ లారీ, ఎలక్ట్రిక్ స్కూటీ ఢీ కొన్న ఘటనలో తండ్రీ కొడుకులు స్పాట్ లోనే చనిపోయారు. ఈ ఘటనలో లారీ కాలి బూడిద అయింది. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గౌరెల్లి పాపాయి గూడ చౌరస్తా వద్ద ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన కుత్తడి కుమార్, అతని కుమారుడు ప్రదీప్ (ఏడోతరగతి చదువుతున్నాడు. ఎలక్ట్రిక్ స్కూటర్ పై వెళుతున్నారు.ఈ క్రమంలోనే పాపాయి గూడ చౌరస్తా రాగానే ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీని బైక్ ఢీ కొట్టడంతో లారీ క్యాబిన్ లో ఒకసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో టిప్పర్ మరియు ఎలక్ట్రిక్ స్కూటర్ దగ్ధమయ్యాయి. వీటితో పాటు ప్రదీప్ కూడా మంటల్లో సజీవ దహనమయ్యాడు. ప్రదీప్ తండ్రి కూడా తీవ్ర గాయాలతో స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయాడు. ఒకే కుటుంబంలో తండ్రీ కొడుకులు ఒకేసారి చనిపోవడంతో మృతుల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి దేహాలను పోస్టు మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అయితే టిప్పర్ లారీ డ్రైవర్ మాత్రం పరారీలో ఉన్నట్లు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బావ బామ్మర్దులు ఇద్దరూ జోగడు.. బాగడు

**మొదటిపేజీ తరువాయి**

ఆదుకునే వాణ్ణి' అన్నారు. టైం బాగోలేక ఓడిపోయినని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్.. హరీశ్ కి సవాల్.. ఇప్పటి వరకు 6 కోట్ల మంది మహిళలు బస్సులో తిరిగారు.. మీకు అమరవీరుల స్థూపం మాత్రమే తెలుసు.. వచ్చి నివాళి అర్పించి పోతరు.. మా వాళ్లకు మీరు అధికారంలో ఉన్నప్పుడు సభలో మైక్ ఇచ్చారా..? ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచింది మేము. కేసీఆర్ కుటుంబానికి అక్కర లేకపోవచ్చు కానీ.. పేదలకు ఇది ఎంతో అవసరం.. హరీశ్.. కేటీఆర్..మీ తొమ్మిదేళ్లు పాలన ని.. కేసీఆర్ పాలన అన్నారు.. కాంగ్రెస్ అధికారంలో రాగానే ప్రజా పాలన అన్నారు కానీ.. రేవంత్ పాలన అనలేదు. ప్రజా పాలన అనే సంస్కారం మీకు లేనే లేదు. మీకు.. మా కాంగ్రెస్ కి తేడా అదే. 9 ఏండ్లలో సీఎం సెక్రటేరియట్ కి పోలేదు.

మా అధికారం లోకి వచ్చాకా సెక్రటేరియట్ లో ఫైళ్లకు దుమ్ము దులుపుతున్నారు. ప్రాజెక్టు లు కుంగిపోయిన చరిత్ర ఎక్కడైనా ఉందా..? కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఎక్కడైనా కుంగినయా..? రుణమాఫీ మీద మాట్లాడే హక్కు కేటీఆర్..హరీష్ కి ఉందా. మీది నోరా.. మోరా. మీవన్నీ మురికి ముచ్చట్లే.. లక్ష మాఫీ చేయడానికి నాలుగేండ్లు పట్టింది. అప్పు తీరక పోగా.. వడ్డీ పెరిగింది. మీరేమైన ఖజానా ఇచ్చి పోయారా..? ఆరు లక్షల కోట్ల అప్పు .. బొక్క పెట్టి పోయారు. మా ఆర్థిక మంత్రి మీ అప్పులు చేసి తలకాయ పట్టుకున్నాడు. అప్పు చేయడం కాదు..వడ్డీలు ఎలా కడదాం అనుకున్నావు. అప్పులు తెచ్చి పెట్టు అని జనం ఆడిగారా. . ప్రజలు అంటే బిడ్డల లాంటి వాళ్ళు. ప్రజలకు అప్పులు ఇచ్చాడు కేసీఆర్. కేసీఆర్ పిల్లలకు మాత్రం అప్పులు లేవు..ఆస్తులే ఇచ్చారు. హరీష్.. కేటీఆర్ మాట్లాడే మాటలు జిమ్మిదారి మాటలు కావు. తాడు బొంగరమా నీది. బావ బామ్మర్దులు ఇద్దరూ జోగడు.. బాగడు. కాంగ్రెస్ ని..రేవంత్ ని అనడానికి మీకున్న అర్హత ఏంటి..? 70 ఏండ్లు ఏం చేసింది కాంగ్రెస్ అంటున్నారు బావ బామ్మర్దులు. సోనియాగాంధీ ఇంటికి వెళ్లి కాళ్లుఎందుకు మొక్కారు. తెలంగాణ ఇచ్చింది కాబట్టి కాళ్లు మొక్కారు. ఇదే సాక్ష్యం కదా కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పడానికి' అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

# బీఆర్ఎస్ లీడర్ల మధ్య వార్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

చేవెళ్ల లోక్‌సభ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ వర్గపోరు బయటపడింది. ఇరువర్గాల పరస్పర నినాదాలతో సమావేశం వేడెక్కింది. పార్లమెంటు ఎన్నికల సన్నాహాల్లో భాగంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో.. ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అనుచరుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మహేందర్ రెడ్డి మాట్లాడే సమయంలో రోహిత్ రెడ్డి వర్గం నినాదాలు చేసింది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం తలెత్తింది. దీంతో మాజీ మంత్రి హరీశ్‌రావు కలగజేసుకొని ఇరువర్గాలకు సర్దిచెప్పారు.

# బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

**షాబాద్, విశాల భారతి:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన షాబాద్ మండల పరిధిలోని సంకెపల్లి గూడ గ్రామంలో గురువారం రాత్రి 11 గంటలకు చోటుచేసుకుంది. షాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. షాబాద్ మండల పరిధిలోని సంకెపల్లిగూడ గ్రామానికి చెందిన మలే రాఘవేందర్ గౌడ్ (21) మోటర్సైకిల్ అదుపు తప్పి కింద పడి మృతి చెందాడు. గురువారం రాత్రి సంకెపల్లిగూడ నుండి నాగర్ గూడకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో భారత్ గ్యాస్ గోదాం వద్ద బైక్ అతివేగంగా నడపటం వల్ల అదుపుతప్పి డివైడర్ కు ఢీకోనడం వల్ల ఛాతీలో బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం షాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందిన్నట్లు తెలిపారు. శుక్రవారం మృతుని తండ్రి శ్రీశైలంగౌడ్



ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# లోక్ సభ ఎన్నికల్లో గెలుపుమాదే

- రైతు బంధు ఎందుకు ఇస్తలేరు
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఢిల్లీలో తెలంగాణ నేతలు అంటే బీఆర్ఎస్ నేతలే గుర్తుకు వస్తారని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు. కాంగ్రెస్‌కు మధ్య కేవలం 2శాతం ఓట్ల తేడా మాత్రమే ఉందని గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ఓడిపోయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారు. ప్రజలు బీరాసతోనే ఉన్నారు. పార్లమెంట్ , స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమే గెలుస్తాం. ఎన్నికలప్పుడు రైతుబంధు ఆపింది కాంగ్రెస్సే. మీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందరికీ రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదు? మేము అధికారంలో ఉన్నప్పుడు




చెప్పి మరీ రైతుబంధు ఇచ్చే వాళ్లం. రైతుల వివరాలు మొత్తం వ్యవసాయ శాఖ వద్ద ఉన్నాయి. క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ఇప్పటివరకు ఒక్కరైతుకైనా బోనస్ ఇచ్చారా? రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

# భారీగా గంజాయి సీజ్

**కొత్తగూడెంలో రూ. 1.62 కోట్లు విలువజేసే గంజాయి పట్టివేత**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** కొత్తగూడెంలో అక్రమంగా తరలిస్తున్న భారీ గంజాయిని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. రూ. 1.62 కోట్ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా.. ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ ఎస్కే అబ్దుల్ రెహమాన్ మీడియాతో మాట్లాడుతూ పట్టణ శివార్లలోని రేగళ్ల క్రాస్‌రోడ్‌లో సాధారణ వాహనాల తనిఖీల్లో ఈ విషయం బయటపడిందని వెల్లడించారు. ట్రక్కులో ప్రత్యేకంగా నిర్మించిన చాంబర్‌లో 650 కిలోల గంజాయిని గుర్తించామని తెలిపారు. అరెస్టయిన వ్యక్తులు ట్రక్కు డ్రైవర్ సుందర్ రామ్, లారీ క్లీనర్ సురేష్ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇద్దరూ రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలోని నాగౌర్ తహసీల్‌లోని అలయ్ గ్రామానికి చెందినవారుగా గుర్తించామన్నారు. ప్రధాన నిందితుడు రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాకు చెందిన ఓం ప్రకాష్ ఆదేశాల మేరకు వీరిద్దరూ ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు అడవుల నుంచి గంజాయిని సేకరించినట్లు సమాచారం. పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, ఓం ప్రకాష్ మరియు చిత్తూరుకు చెందిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పరారీలో ఉన్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో లారీ, మూడు మొబైల్ ఫోన్లు ఉన్నాయని డీఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న వ్యక్తులను పట్టుకునేందుకు మరియు ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన నెట్‌వర్క్‌ను మరింత లోతుగా పరిశోధించడానికి పరిశోధనలు కొనసాగుతున్నాయి.

# అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ పరీక్షలకు

- జనవరి 17 లోగా ఫీజు చెల్లించాలి
- కోఆర్డినేటర్ శంకర్

**విశాల భారతి, హయత్‌నగర్:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ సెకండియర్ థర్డ్ సెమిస్టర్, థర్డ్‌ఇయర్ 5వ సెమిస్టర్ ఫీజులు ఆన్‌లైన్‌లో చెల్లించడానికి ఈ నెల 17 ఆఖరు తేదీ అని కోఆర్డినేటర్ ఈ శంకర్ తెలిపారు. స్టూడెంట్లు థర్డ్‌ఇయర్ చదువుతున్న 5వ సెమిస్టర్ విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఎగ్జామ్ ఫీజు చెల్లించడానికి లాస్ట్‌డేట్ జనవరి 17 అని, రూ.500 రుసుముతో చివరి తేదీ జనవరి 23 వరకు ఉందని తెలిపారు. థర్డ్‌సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 16 నుంచి ఫిబ్రవరి 22 వరకు, ఐదో సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 26 నుంచి మార్చి 2వ తేదీ వరకు నిర్వహించినట్లు తెలిపారు.





# ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలి

- మండలంలోని అన్నిగ్రామాలను అభివృద్ధి చేస్తా
- మంత్రి పొన్నం ప్రభాకర్

**సైదాపూర్, విశాల భారతి:** మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన సందర్భంగా మండల కేంద్రానికి మొదటిసారి రావడంతో సైదాపూర్ ఎస్సీ కాలనీ నుండి వెంకయ్య పెల్లి సింగల్ విండో కార్యాలయం వరకు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా విజయోత్సవ ర్యాలీ చేశారు. అనంతరం గజ మాలవేసి శాలువాతో సన్మానం చేశారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పొన్నం ప్రభాకర్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాంగ్రెస్ కార్యకర్తలకు అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండారం శ్రీనివాస్ రాఘవులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్ట పల్లి కిస్టయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతంగి రవీందర్, గడ్డం అబ్బయ్య, వీరాగోని శంకర్, వీరగోని సదానందం, పడాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# కూచిపూడి కళావైభవంలో అలరించిన సునార్కర్ ఆరాధ్య

**మందమర్రి టౌన్, విశాల భారతి:** భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కై నిర్వహించిన కూచిపూడి కళా వైభవంలో మందమర్రి పట్టణానికి చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని సునార్కర్ ఆరాధ్య వీక్షకులను తన నృత్యంతో ఆకట్టుకుంది. శుక్రవారం పట్టణంలోని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ మాట్లాడుతూ కూచిపూడి కళా వైభవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్కలు హాజరయ్యారని తెలిపారు. ఇట్టి ప్రదర్శనలో పాఠశాల విద్యార్థిని సునార్కర్ ఆరాధ్య ప్రదర్శన ఇవ్వడం సంతోషంగా ఉందని, ఆరాధ్య భవిష్యత్తులో నిర్వహించూ సాంస్కృతిక కార్యక్రమాలకు తమ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆరాధ్యను పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం ఎం రాజు, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పట్టణ పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రైమరీ ఇంచార్జ్ సునీత, డీన్ ఎర్ర సంపత్, అర్చన, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య పూజిత శ్రీరామ అక్షింతల వితరణ

**షాబాద్, విశాల భారతి:** అయ్యోధ్య రామ మందిర అక్షింతలను ఇంటింటా పంపిణీ చేసినట్లు లక్ష్మరావుగూడ గ్రామ సర్పంచ్ అనిత పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని లక్ష్మరావుగూడ గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం హనుమాన్ దేవాయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అయోద్య శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇంటింటికీ అక్షింతల పంపణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయోధ్యలో నిర్మితమవుతున్న శ్రీరాముడి ఆలయ ప్రాణప్రతిష్ట సమయంలో వేసిన అక్షింతలను దేశవ్యాప్తంగా అన్ని హిందువుల గృహాలకు చేర్చాలని శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్ణయించింది. ఆ అక్షింతలను భక్తులకు పంపిణీ చేయనున్నట్లు బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్ర కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామస్తులు శ్రీనివాస్, బంటు కిష్టయ్య, కుమార్, చంద్రారెడ్డి, రాజశేఖరెడ్డి, ఎల్లారెడ్డి, బోడరెడ్డి, నాగిరెడ్డి, గ్రామస్తులు తదితరులున్నారు.




# దాతలు ముందుకురావాలి

**కుర్వగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దనలక్ష్మి**

**షాబాద్, విశాల భారతి:** పేద విద్యార్థులకు సహకారం అందించేందుకు దాతలు ఎంతో కృషి చేస్తున్నారని కుర్వగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దనలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని కుర్వగూడ ప్రాథమిక పాఠశాలల్లో 20042005 బ్యాచ్ ఐదవ తరగతి పూర్వపు విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల పాఠశాలకు 2 ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి సాయం చేస్తే వారి కుటుంబాలు మీ మేలును మరిచిపోరన్నారు. విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు గాదె మహేష్, రామకృష్ణ ఆనంద్ ప్రవీణ్, నవిత గ్రామస్తులు తదతరులున్నారు.

## రాకెట్ రూపకల్పనలో

# ఎన్నో తప్పులు చేశా



- 2023లో 3 ప్రాజెక్టుల్లో ఘన విజయం
- గత 60 సంవత్సరాలుగా ఇస్రో ఎంతో కృషి
- ఇండస్ట్రీ వృద్ధి, హెరిటేజ్‌లో హైదరాబాద్ ఉన్నత స్థానం
- 12వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్
- డాక్టరేట్ ఇచ్చిన జేఎన్టీయూహెచ్



**విశాలభారతి,హైదరాబాద్:** హైదరాబాద్ జేఎన్‌టీయూ 12వ స్నాతకోత్సవంలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ వీసీ కట్ట నరసింహారెడ్డి, ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఉత్తమ ప్రతిభ చాటిన 54 మంది విద్యార్థులు, పరిశోధకులకు బంగారు పతకాలు, వీరితో పాటు డిగ్రీ పూర్తి చేసుకున్న ఇంజనీరింగ్, ఎంటెక్ విద్యార్థులకు యూనివర్సిటీ పట్టాలు అందించింది. ఇండస్ట్రీ వృద్ధి, హెరిటేజ్‌లో హైదరాబాద్ ఉన్నత స్థానంలో ఉందని తెలిపారు. ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనే సామర్థ్యం ఉండాలని అన్నారు. అంతరిక్ష రంగం ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకర్షిస్తుందని చెప్పారు. అందుకే చంద్రయాన్3 పై ఎంతో ఆసక్తి నెలకొందని తెలిపారు. ఎంతోమందికి ఈ ప్రయోగం ఉపయోగం గురించి మొత్తం తెలియకపోవచ్చని, కానీ అందరిని ఎంతో గర్వించేలా చేసిందని పేర్కొన్నారు. గత 60 సంవత్సరాలుగా ఇస్రో ఎంతో కృషి చేస్తోందని సోమనాథ్ వివరించారు.ఇస్రో విద్యాసంస్థలు, పరిశ్రమలతో కలిసి ముందుకు వెళ్తోందని సోమనాథ్ వివరించారు. అంతరిక్ష రంగంలో మరిన్ని అంకురాలు, పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఎన్నో పరాజయాలు చూశానని వివరించారు. పరాజయం పొందినప్పుడు ఎవ్వరూ పట్టించుకోరని చెప్పారు. 2023లో తాము 3 ప్రాజెక్టుల్లో ఘన విజయం సాధించామని సోమనాథ్ తెలిపారు. తన జీవితంలో రాకెట్ రూపకల్పనలో ఎన్నో తప్పులు చేశానని, అపజయం గెలుపునకు పాఠం లాంటిదని సోమనాథ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఉందని చాలా మందికి తెలియదని అన్నారు. యూనివర్సిటీలతో మరింత ఎక్కువగా కలిసి పని చేసేందుకు ఏం చేయాలో వీసీతో చర్చించినట్లు వెల్లడించారు. తక్కువ ఖర్చుతో ప్రాజెక్ట్‌లు చేసేందుకు కృషి చేస్తున్నామని, మంచి టెక్నాలజీని తక్కువ ఖర్చుతో ఎలా తీసుకురాగలమో ఆలోచించాలని సోమనాథ్ విద్యార్థులకు సూచించారు.





# లచ్చమ్మగూడెంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

- ప్రారంభించిన సర్పంచ్ జెన్నాయికోడె అలివేలు లచ్చయ్య
- క్యాంప్‌ను అందరూ వినియోగించుకోవాలని పిలుపు

**విశాల భారతి, సంస్థాన్‌నారాయణపురం:** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు అందజేసేందుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతున్నది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో అధికారులు, సిబ్బంది శుక్రవారం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు పలు గ్రామాల్లో అధికారులు కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ నెల 6వ తేదీలోగా ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలోని లచ్చమ్మగూడెం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంపీడీవో బి. యాదగిరి సర్పంచ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యాదగిరి మాట్లాడుతూ.. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేయాలన్నారు. అనంతరం సర్పంచ్ జెన్నాయి కోడె అలివేలు లచ్చయ్య మాట్లాడుతూ.. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. , ఉప సర్పంచ్ భాను బేగం, వార్డు మెంబర్లు అలుగుబెల్లి విమలమ్మ, వరికుప్పల ఇద్దయ్య, గౌని శ్రీనివాస్, కోఆప్షన్‌మెంబర్ పగిళ్ల లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి మహబూబ్, గ్రామ పంచాయతీ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# శరద్ పవార్ మనవడి కంపెనీల్లో ఈడీ సోదాలు

- బారామతి ఆగ్రో, అనుబంధ సంస్థలో దాడులు
- ఆరు ప్రాంతాల్లో సోదాలు




**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** మహారాష్ట్ర స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు కుంభకోణం దర్యాప్తులో భాగంగా ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ మనవడు రోహిత్ పవార్కు చెందిన బారామతి ఆగ్రో, అనుబంధ సంస్థలో శుక్రవారం ఈడీ దాడులు జరిపింది. బారామతి, పుణె, ఔరంగాబాద్, అమరావతితో సహా దాదాపు ఆరు ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. కాగా, మహారాష్ట్ర కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టర్ కొనుగోలు వేలంలో అవకతవకలు జరిగాయని బారామతి ఆగ్రో కంపెనీపై ముంబయి పోలీసులు 2019 ఆగస్టులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్ఫోర్స్మెంట్ డైరక్టరేట్ రంగంలోకి దిగింది. బారామతి అగ్రో కంపెనీకి చెందిన నిధులను అక్రమంగా మళ్లించారనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ తనిఖీలు చేపట్టింది.



# హామీలు అమలు చేయమంటే నిందలా

- అమలు కాని హామీలతో అధికారంలోకి కాంగ్రెస్
- గత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదు
- మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రానున్న పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కొంత తేడాతో ఓడిపోయినప్పటికీ, ఓటమికి కుంగిపోకుండా పార్టీ పటిష్టత కోసం పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వినయ్ భాస్కర్ చెప్పారు. గత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. ప్రజాస్వామ్యబద్ధంగా హామీలను అమలు చేయాలని కోరితే బీఆర్ఎస్‌పై నిందారోపణలు మోపడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడంపై వినయ్ భాస్కర్ స్పందించారు. ఎవరు పార్టీ మారినా లక్ష్య సాధనలో వెనకడుగు వేయమని బీఆర్ఎస్ నేత వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పని చేద్దామని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

# భారత్లో నంబర్ 1@అదానీ

- అత్యంత ధనవంతుడిగా అవతరణ
- అంబానీని వెనక్కి నెట్టిన వైనం
- 97.6 బిలియన్ డాలర్లకు సంపద
- బ్లూమ్బర్గ్ బిలయనీర్స్ ఇండెక్స్ నివేదిక



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
అపరకుబేరుడు గౌతమ్ అదానీ, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీని వెనక్కి నెట్టి భారత దేశంలోనే అత్యంత ధనవంతుడిగా అవతరించారు. బ్లూమ్బర్గ్ బిలయనీర్స్ ఇండెక్స్ ప్రకారం అదానీ ఆస్తుల విలువ 97.6 బిలియన్ డాలర్లకు చేరింది. ఇటీవల స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయిన అదానీ గ్రూప్ షేర్లు భారీ లాభాలు ఆర్జించడమే ఇందుకు కారణం.బ్లూమ్బర్గ్ బిలయనీర్స్ ఇండెక్స్ ప్రకారం గౌతమ్ అదానీ 97.6 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలోనే 12వ అత్యంత ఐశ్వర్యవంతుడిగా, భారత్లో నంబర్ 1 ధనవంతుడిగా నిలిచారు. అదానీ గ్రూప్ కంపెనీల చైర్మన్ గౌతమ్ అదానీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల జాబితాలో 3వ స్థానానికి ఎగబాకి, అంతే వేగంగా కిందకు దిగివచ్చారు. మళ్లీ అత్యంత వేగంగా పుంజుకున్నారు. బ్లూమ్బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్లో భారత్లోనే అత్యంత సంపన్నుల జాబితాలో అగ్రస్థానానికి చేరుకున్నారు. ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీని వెనక్కి నెట్టి అదానీ నంబర్ వన్ స్థానానికి ఎగబాకారు. అంతేకాదు ఆసియాలనే అత్యంత సంపన్నుడిగా, ప్రపంచంలోని 12వ ఐశ్వర్యవంతునిగా నిలిచారు.

**రెండో స్థానానికి ముకేశ్..**

ప్రస్తుతం రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ఆస్తుల విలువ 97 బిలియన్ డాలర్లుగా ఉంది. కొంచెం సంపద తేడాతో ఆయన రెండో స్థానానికి చేరారు. ప్రస్తుతం ముకేశ్ అంబానీ ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో 13వ స్థానంలో ఉన్నారు. గతేడాది నుంచి అదానీ, అంబానీ ఇద్దరూ వరల్డ్ రిచెస్ట్ లిస్ట్‌లో తమ స్థానాలను మెరుగుపరుచుకుంటున్నారు. 2023లో గౌతమ్ అదానీ ప్రపంచ ధనవంతుల జాబితాలో 15వ స్థానంలో ఉంటే, ముకేశ్ అంబానీ 14వ స్థానంలో ఉండేవారు. కానీ నేడు వారు వరుసగా 12, 13 స్థానాలకు ఎగబాకారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్‌దే

- గెలుపోటములు సాధారణమే
- ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం
- బీఆర్ఎస్ ఓడినందుకు ప్రజలు బాధపడ్డారు
- చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఎన్నికల్లో గెలుపోటములు సాధారణమే అని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలు కే.కేశవరావు, హరీశ్‌రావు, కడియం శ్రీహరి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికలపై గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలకు ఎలా ముందుకెళ్లాలో చర్చించుకున్నామని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు వచ్చిన ఓట్ల శాతంలో తేడా కేవలం 1.8 మాత్రమే అని రంజిత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని.. అధికారంలోకి రాగానే రైతుబంధు, రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు అన్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఓడిపోయినందుకు ప్రజలు బాధపడ్డారని ఆయన అన్నారు. ప్రజలంతా కేసీఆర్ వైపే ఉన్నారని తెలిపారు. తమ బలం.. బలగం కేసీఆర్ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఎదురుండదు అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని జోస్యం చెప్పారు.

# కరోనా డేంజర్ బెల్స్.. గడిచిన 24 గంటల్లో 12 మంది మృతి



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ మరోసారి భారత్‌లో చాప కింద నీరులా విస్తరిస్తోంది. రోజురోజుకీ పాజిటివ్ కేసులు పెరిగిపోతున్నాయి. మరోవైపు మహమ్మారి బారిన పడి మరణిస్తున్న వారి సంఖ్య కూడా పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది.గడిచిన 24 గంటల్లో 761 మంది కరోనా బారిన పడ్డారు. ఒక్క రోజులోనే 12 మంది మృత్యువాతపడ్డారు. ఈ మేరకు కేంద్ర వైద్యారోగ్యశాఖ శుక్రవారం హెల్త్ బులిటెన్ విడుదల చేసింది. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,423కి చేరింది.అత్యధికంగా కేరళలో 1,249 యాక్టివ్ కేసులు ఉండగా కర్ణాటక 1,240, మహారాష్ట్ర 914, తమిళనాడు 190, చత్తీస్‌గఢ్ ఆంధ్రప్రదేశ్‌లో 128 చొప్పున యాక్టివ్ కేసులు ఉన్నాయి. కోవిడ్‌తో మరణించిన వారిలో కేరళలో అయిదుగురు, కర్ణాటకలో నలుగురు, మహారాష్ట్రలో ఇద్దరు, ఉత్తరప్రదేశ్‌లో ఒక్కరు ఉన్నారు. కాగా గతేడాది తగ్గుముఖం పట్టిందనుకున్న కరోనా డిసెంబర్ నుంచి పెరుగుతూ వస్తోంది. డిసెంబర్ 5 వరకు వందలోపు నమోదైన కేసులు.. తర్వాత కొత్త వేరియంట్ వెలుగుచూడంతో ఒక్కసారిగా పెరిగిపోయాయి. 2020లో కరోనా తొలిసారి బయటపడినప్పటి నుంచి ఇప్పటివరకు 4.5 కోట్ల మంది కరోనా బారిన పడగా.. 5.3లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. 4.4 కోట్ల మంది మహమ్మారి నుంచి కోలుకున్నారు. దేశంలో రికవరీ రేటు 98.81 శాతంగా ఉంది. ఇక 220.67 కోట్ల వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




# గడపగడపకు అయోధ్య అక్షింతలు పంపిణీ

**భీమదేవరపల్లి, విశాల భారతి:** అయోధ్యలో శ్రీరామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో పలు కాలనీలో శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమం జరిగింది. శ్రీరామ సేవా సమితి సభ్యులు అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను, శ్రీరాముడి పత్రం, ఒక ఫోటో ఇంటింటికి శుక్రవారం అందజేశారు. శ్రీరాముడి నామస్మరణతో కాలనీ మార్మోగింది. ప్రాణ ప్రతిష్ఠ రోజున ప్రతీ ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించి దీపావళి జరుపుకోవాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దొంగల కొమురయ్య, గుండేటి శ్రీధర్, బైరి సదానందం, సుంచు రాంబాబు, రణధీర్, రాణా ప్రతాప్, అరుణ, మనమ్మ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలకు లబ్ధి

- ఎమ్మెల్యే వేముల
- అమ్మనబోలు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తా
- అభయస్తం దరఖాస్తులు స్వీకరణలో ఎమ్మెల్యే



**నార్కట్ పల్లి,విశాలభారతి:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలో నిర్వహించిన "ప్రజా పాలన" లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ అని అప్పుల తెలంగాణగా మార్చిందన్నారు. 10యెండ్లలో ఒక కొత్త రేషన్ కార్డులు పించన్లు ఇవ్వలేదని అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద వారికి లబ్ధి చేకూరుతుందని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించారని బిఆర్ ఎస్ ప్రభుత్వం అమ్మనబోలు గ్రామాన్ని ఎన్నికల కోసమే మండలం గా ఏర్పాటు చేస్తామని చెప్పి తూతు మంత్రంగా ప్రకటన చేసిందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కచ్చితంగా అమ్మనబోలునీ మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్నారు.ఈ రాష్టంలో ఇందిరమ్మ రాజ్యం వస్తే 06 గ్యారంటీ స్కీమ్లను అమలు చేస్తాం అన్ని చెప్పిన వెంటనే 48 గంటల్లోనే 2 హామీలను అమలు చేసిందన్నారు.ఈ అభయహస్తం గ్యారంటీలకి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపిటిసి సైదులు మాట్లాడుతూ అమ్మనబోలు గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేశారని, మండల కేంద్రం ఏర్పాటు కోసం ఏండ్ల నుండి పోరాటం చేస్తే ఎన్నికల ముందు హామీ ఇచ్చి చేతులు దులుపుకుందని ఇప్పుడు మండల కేంద్రంగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పద్మ, పంచాయతీరాజ్ ఏ ఈ మోహన్, ఎంపిటిసి సైదులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఊశయ్య, సిపిఐ నాయకులు లోడంగి శ్రవణ్,అక్కెనపల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, గ్రామశాఖ అధ్యక్షులు పరశురాం, మాజీ సర్పంచులు పైళ్ల మధుసూదన్ రెడ్డి కావటి యాదయ్య, పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి హిందువు అయోధ్య గురించి
# ఈ విషయాలు తెలుసుకోవాలి

**విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు పడాల రమేష్**



**సైదాపూర్, విశాల భారతి:** మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు పడాల రమేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అయోధ్యలో శ్రీరామ జన్మభూమి మనకు రావడానికి ఒక ముఖ్య కారకుడు అయిన కె.కె.నాయర్ గురించి తెలుసుకుందాం. నాయర్ అని పిలువబడే కందంగళం కరుణాకరన్ నాయర్ 1907లో సెప్టెంబర్ 7న కేరళలోని అలప్పుజాలోని గుటన్‌కడు అనే చిన్న గ్రామంలో జన్మించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు, అతను ఇంగ్లాండ్ వెళ్లి 21 సంవత్సరాల వయస్సులో బారిస్టర్ అయ్యి స్వదేశానికి తిరిగి వచ్చే ముందు ఐసియస్ పరీక్షలో విజయం సాధించాడు. కేరళలో కొంతకాలం పనిచేసిన ఆయన నిజాయితీకి పేరుగాంచారు. ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రజల సేవకునిగా పేరు తెచ్చుకున్నారు. 1945లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సివిల్ సర్వెంట్‌గా చేరారు. అతను వివిధ పదవులలో పనిచేశాడు. జూన్ 1, 1949న ఫైజాబాద్ డిప్యూటీ కమిషనర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. బాల రాముని విగ్రహం అయోధ్య మందిరంలో హఠాత్తుగా కనిపించిందని ఫిర్యాదు రావడంతో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అప్పటి ప్రధాని నెహ్రూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ అక్కడికి వెళ్లి విచారణ చేయవలసిందిగా కె.కె.నాయర్‌ను కోరగా, కేకే నాయర్ తన సబార్డినేట్, గురుదత్ సింగ్ ని దర్యాప్తు చేసి నివేదిక ఇమ్మనమని కోరాడు. సింగ్ అక్కడికి వెళ్లి సమగ్ర నివేదికను కేకే నాయర్‌కు అందించారు. హిందువులు అయోధ్యను రాముడు జన్మస్థలంగా ఆరాధిస్తున్నారు అని.. అది ఒక మసీదుగా ఉంది అని అక్కడ ముస్లింలు సమస్యలు సృష్టిస్తున్నారు. కానీ అది హిందూ దేవాలయమని ఆయన నివేదిక తెలియచేసింది. అంతే కాక అక్కడ పెద్ద దేవాలయం నిర్మించాలని కూడా ఆయన సూచించారు. దాని కోసం ప్రభుత్వం భూమి కేటాయించాలని, గొడవలు జరగకుండా ముస్లింలు ఆ ప్రాంతానికి వెళ్లకుండా నిషేధించాలని ఆయన నివేదికలో పేర్కొన్నారు. ఆ నివేదిక ఆధారంగా ఆలయానికి 500 మీటర్ల పరిధిలోకి ముస్లింలు వెళ్లడాన్ని నిషేధిస్తూ నాయర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిషేధాన్ని ఇప్పటి వరకు ప్రభుత్వం కానీ, కోర్టు కానీ ఎత్తివేయలేకపోవడం గమనార్హం. ఇది విని, నెహ్రూ చిరాకు పడి కోపం తెచ్చుకుని ఆ ప్రాంతం నుండి హిందువులను తక్షణమే ఖాళీ చేయించి రామ్ లల్లాను తొలగించాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. నెహ్రు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ వెంటనే హిందువులను ఖాళీ చేయించాలని, రామ్ లల్లా విగ్రహాన్ని తొలగించాలని నాయర్‌ను ఆదేశించారు. కానీ నాయర్ ఆ ఉత్తర్వులను అమలు చేసేందుకు నిరాకరిస్తూ, మరోవైపు రామ లల్లాకు రోజూ పూజ చేయాలని మరో ఆదేశం జారీ చేస్తూ పూజకు అయ్యే ఖర్చు, పూజ చేసే పూజారి జీతం కూడా ప్రభుత్వమే భరించాలని ఉత్తర్వు జారీ చేశారు. ఈ ఉత్తర్వుతో భయపడిన నెహ్రూ వెంటనే నాయర్‌ని ఆ పదవి నుండి తొలగించాలని ఆదేశించారు. అయితే, నాయర్ అలహాబాద్ కోర్టుకు వెళ్లి తన కేసు తానే వాదించుకుని నెహ్రూ జారీ చేయించిన తొలగింపు ఉత్తర్వులకు వ్యతిరేకంగా విజయం సాధించారు. నాయర్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అదే స్థలంలో పని చేసేందుకు అనుమతించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశం నెహ్రూకు చెంప పెట్టులా తగిలింది. ఈ పరిస్థితులులో అయోధ్య వాసులు ఎన్నికల్లో పోటీ చేయాలని నాయర్‌ను కోరారు. అయితే ప్రభుత్వోద్యోగి అయిన తాను ఎన్నికల్లో పోటీ చేయలేనని నాయర్ చెప్పడంతో, నాయర్ భార్యను అయినా పోటీ చేయాలని అయోధ్య వాసులు కోరారు. ప్రజల అభ్యర్థనను అంగీకరిస్తూ, శకుంతలా నాయర్ ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల సందర్భంగా అయోధ్యలో అభ్యర్థిగా బరిలోకి దిగారు. అప్పట్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించినా అయోధ్యలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి పై నాయర్ భార్య భారీ మెజారిటీతో గెలిచారు. శకుంతల నాయర్ 1952లో జనసంఘ్‌లో చేరి సంస్థను అభివృద్ధి చేయడం ప్రారంభించారు. ఇది చూసి ఆశ్చర్యపోయిన నెహ్రూ, కాంగ్రెస్ పార్టీ.. నాయర్‌పై ఒత్తిడి తీసుకురావడంతో నాయర్ తన పదవికి రాజీనామా చేసి అలహాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేయడం ప్రారంభించాడు. 1967లో పార్లమెంటుకు ఎన్నికలు ప్రకటించబడినప్పుడు, ప్రజలు నాయర్, అతని భార్యను పోటీకి ఒప్పించడంలో విజయం సాధించారు. బహ్రైచ్, కైసర్‌గంజ్ నియోజకవర్గాలను గెలవడానికి ప్రజలు నాయర్ దంపతులకు సహాయం చేసారు. వారిది ఒక చారిత్రాత్మక విజయం. శకుంతల నాయర్ మొత్తంగా ఒక సారి ఎమ్మెల్యేగా మూడు సార్లు ఎంపీగా గెలిచారు. విచిత్రం ఏమిటంటే నాయర్ పలుకుబడి ఎంత అంటే అతని డ్రైవర్ కూడా ఫైసలాబాద్ నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభ సభ్యునిగా ఒకసారి ఎన్నికయ్యాడు. ఆ తర్వాత ఇందిర పాలనలో దేశంలో అత్యవసర పరిస్థితి విధించినపుడు ఈ దంపతులను అరెస్టు చేసి జైలులో పెట్టారు. కానీ వారి అరెస్టు అయోధ్యలో భారీ అలజడికి కారణం అవ్వడంతో భయపడిన ప్రభుత్వం వారిని జైలు నుండి వెంటనే విడుదల చేసింది. ఆ దంపతులు అయోధ్యకు తిరిగి వచ్చి తమ ప్రజా సేవను కొనసాగించారు. స్వాతంత్ర్యానంతరం అయోధ్య కేసును తొలిసారిగా పరిష్కరించింది నాయర్. ఇది పూర్తిగా అతనిచే నిర్వహించబడింది. మరి ఇప్పటికీ కూడా ఆయన అధికారిగా జారీ చేసిన ఉత్తర్వులను హిందూ వ్యతిరేకులు మార్చలేకపోయారు. నాయర్ జారీ చేసిన ఆ ఆదేశాలు ఆధారంగానే పూజలు, రామ్ లల్లా దర్శనం ఇప్పుడు కూడా కొనసాగుతోంది.1976లో నాయర్ తన స్వగ్రామానికి తిరిగి రావాలనుకున్నాడు. అయితే ఆయన వెళ్లేందుకు ప్రజలు అనుమతించలేదు. నాయర్ తన చివరి రోజుల్లో తన స్వగ్రామంలో ఉండాలనుకుంటున్నానని ప్రజలకు నచ్చచెప్పి వీడ్కోలు తీసుకున్నారు. సెప్టెంబర్ 7వ తేదీ 1977 లో ఆయన తన స్వగ్రామంలో శ్రీరామచంద్రమూర్తి పాదారవిందాలకు చేరుకున్నాడు. ఆయన చితాభస్మాన్ని స్వీకరించేందుకు ఒక బృందం కేరళకు వెళ్లింది. ఆ చితాభస్మాన్ని అలంకరించిన రథంలో ఘనంగా ఊరేగించి శ్రీరాముడు రోజూ స్నానం చేసి సూర్యుడిని ఆరాధించిన అయోధ్యలోని సరయు నదిలో నిమజ్జనం చేసారు. నాయర్ కృషి వల్లనే మనం అయోధ్యలోని శ్రీరామ జన్మ భూమిలో పూజలు చేయగలుగుతున్నాం. అయోధ్య ప్రజలు ఆయనను దైవమైన వ్యక్తిగా పరిగణించడంలో అందుకే ఆశ్చర్యం లేదు. ఆయన అయోధ్య విషయంలో చేసిన కృషికి గాను విశ్వ హిందూ పరిషత్ వారు అతని స్వగ్రామంలో భూమిని కొని అతనికి స్మారక చిహ్నం నిర్మించారు. కేకే నాయర్ పేరుతో ప్రారంభించబడిన ట్రస్ట్ సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, శిక్షణను అందిస్తోంది అని అన్నారాయన.

# సీఎం ఓఎస్డీగా వేముల శ్రీనివాసులు

**ఆయన స్వగ్రామమైన ముల్కనూర్ లో సంబరాలు**



**భీమదేవరపల్లి, విశాల భారతి:** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో జాయింట్ ఇన్ స్పెక్టర్ జనరల్ పని చేస్తోన్న వేముల శ్రీనివాసులు సీఎం ఓఎస్టీగా నియమితులయ్యారు. ఈ మేరకు గత రెండు రోజుల క్రితమే చీఫ్ సెక్రటరీ ఉత్తర్వు లు జారీ చేశారు. ఆయన రిజిస్ట్రేషన్ శాఖలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. కంప్యూటీకరణ, ఈ చాలానా వంటి అనేక నూతన విధానాలను రూపొందించిన ఘనత ఆయనదే. పౌర సేవల్లో సాంకేతిక వినియోగం పట్ల ఆయనకు సంపూర్ణ అవగాహన ఉన్నది. నిజాయితీగా మారు పేరుగా నిలిచిన శ్రీనివాసులు సీఎం ఓఎస్టీగా నియామకం కావడం పట్ల ఉద్యోగులు, అధికారులు, ఆయన సొంత గ్రామమైన ముల్కనూర్ గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముల్కనూర్ లో మిత్రులు సహకారంతో ప్రజాగ్రంథాలయాన్ని స్థాపించడంలో అత్యంత కీలక పాత్రను పోషించాడు. ప్రస్తుతం ప్రజా గ్రంథాలయానికి ముఖ్య సలహాదారుడుగా వ్యవహరిస్తున్నాడు.

# బైక్ అదుపుతప్పి యువకుడు మృతి



**షాబాద్, విశాల భారతి:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన షాబాద్ మండల పరిధిలోని సంకెపల్లిగూడ గ్రామంలో గురువారం రాత్రి 11 గంటలకు చోటుచేసుకుంది. షాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. షాబాద్ మండల పరిధిలోని సంకెపల్లిగూడ గ్రామానికి చెందిన మలే రాఘవేందర్ గౌడ్ (21) మోటర్సైకిల్ అదుపు తప్పి కింద పడి మృతి చెందాడు. గురువారం రాత్రి సంకెపల్లిగూడ నుండి నాగర్ గూడకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో భారత్ గ్యాస్ గోదాం వద్ద బైక్ అతివేగంగా నడపటం వల్ల అదుపుతప్పి డివైడర్ కు ఢీకోనడం వల్ల ఛాతీలో బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం షాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందిన్నట్లు తెలిపారు. శుక్రవారం మృతుని తండ్రి శ్రీశైలంగౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




# మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని రాయికల్ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గిరిజన సంఘం విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ నాయక్, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు బీసీ వెల్ఫేర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడును మర్యాద పూర్వకముగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం భాస్కర్ నాయక్ మాట్లాడుతూ సైదాపూర్ మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి వచ్చిన సందర్భంగా రాయికల్ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి తండాకు రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, గుడి నిర్మాణానికి కృషి చేయాలని మెమోరండం ఇచ్చారు. మంత్రి స్పందించి తప్పకుండా తండాను అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్, యూత్ అధ్యక్షులు వేణు నాయక్ మహేందర్ పాల్గొన్నారు.



## ఇంగ్లీష్ పుస్తకాలతో
# విద్యార్థులు రీడింగ్ స్కిల్స్ పెంచుకోవాలి

**ఆకృతి ప్రాజెక్ట్ లీడ్స్ శ్రీనివాస్ సద్దాం హుస్సేన్**

**షాబాద్, విశాల భారతి:** లైబ్రరీలో ఉన్న ఇంగ్లీష్ పుస్తకాలతో విద్యార్థులు రీడింగ్ స్కిల్స్ పెంచుకోవాలని ఆకృతి ప్రాజెక్ట్ లీడ్స్ శ్రీనివాస్, సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని పటేల్ గూడ, తిర్మలాపూర్, కేసారం, కొమరబండ, ఎల్గొండగూడ, కేశవగూడ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ఇంగ్లీష్ లైబ్రరీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్ లైబ్రరీ పుస్తకాలను చదవడం ద్వారా రీడింగ్ స్కిల్స్ పెంచుకోవడం జరుగుతుందన్నారు. ఆకృతి ప్రాజెక్టు ద్వారా విద్యార్థులకు కావలసిన పాఠ్య పుస్తకాలను బోధించేందుకు సుధారాణి అనే ఉపాధ్యాయురాలును నియమించిన్నట్లు తెలిపారు. ఆమె మండటంలో కొన్ని పాఠశాలతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సంగ్లీష్ బోధన చేయనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆబేతగూడ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఆకృతి ప్రాజెక్ట్ పీల్ ఆఫీసర్లు బిరపతి అమీర్, పవిత్ర, రామ నవిత, సంతోష్ తదితరులున్నారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై
# ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా**

**మంచిర్యాల, విశాల భారతి:** వతెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా కమిటీ మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలియజేశారు. ఎలక్షన్ టైంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని ఆశిస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా టీఎన్జీవో, టీజీవో సంఘాలు ఆడుతున్న దొంగనాటకాలను.. మైండ్ గేమ్ లను ఉద్యోగులు గమనించాల్సిందిగా కోరారు. అలాగే కొంతమంది జేఏసీ నాయకులమని బయలుదేరి వీరిని మించి పోయేలా ప్రవర్తిస్తున్నారు అని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఒక శాశ్వత కమిటీని ఏర్పాటు చేయాలని.. అందులో ఒక మంత్రి, ఐఏఎస్ క్యాడర్ కి చెందిన అధికారులను మెంబర్లుగా ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు ఎల్లవేళలా వారి సమస్యను కమిటీకి తెలిపే ఆస్కారం ఉంటుందని అన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మంచిర్యాల్ జిల్లా అధ్యక్షులు దాసరి వెంకటరమణ మాట్లాడుతూ.. ప్రభుత్వంలో పని చేసే అన్ని శాఖల ఉద్యోగుల పాలిట శాపంగా మారిన ఐ ఎఫ్ ఎం ఎస్ ను తొలగించి పాత డి డి ఓ.రిక్వెస్ట్(ఇంపాక్ట్) పద్ధతిని అవలంబించాలని కోరారు.అనంతరం మంచిర్యాల్ జిల్లా మెడికల్ ఫోరం అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ నగదు రహిత ఆరోగ్య సదుపాయాలు ( ఈ హెచ్ ఎస్ ) ఉద్యోగులకు కల్పించాలని కోరారు.తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్ మాట్లాడుతూ 317 జీవోను సవరణ చేయాలని తద్వారా ఉద్యోగుల స్థానికతకు ఇబ్బంది కలగకుండా సవరణలు చేస్తే ఏ సమస్య ఎత్తదని తెలిపారు.తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోశిక మనోజ్, ప్రేమ్ కుమార్ లచ్చన్న ప్రతిభ మాట్లాడుతూ వి ఆర్ ఏ/ వి ఆర్ ఓ వ్యవస్థలను మళ్లీ పునరుద్ధించాలని తద్వారా ప్రభుత్వం చేపట్టే అన్ని పథకాలను గ్రామ గ్రామానికి చేరవేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఫోరం జనరల్ సెక్రటరీ పద్మ, ట్రెజరర్ మహేష్ శంకర్, లక్ష్మీ, మున్సిపల్ డిపార్ట్మెంట్ నుంచి మహేశ్వరి, మజర్, ఇర్ఫాన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డీజే సీజ్.. యజమానిపై కేసు నమోదు

**ఎస్సై చంద్ర కుమార్**



**మందమర్రి టౌన్, విశాల భారతి:** డీజేలపై నిషేధ ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ పెళ్లి భరాత్ లో డిజే సౌండ్స్ ఉపయోగించి న్యూసెన్స్ క్రియేట్ చేసిన డీజేను సీజ్ చేసి, యజమానిపై కేసు నమోదు చేశామని ఎస్సై చంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూరామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజేలపై నిషేధ ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికినీ గురువారం రాత్రి సమయంలో మార్కెట్ ఏరియాలో పెళ్లి భరాత్ లో డీజే నడుపుతూ న్యూసెన్స్ చేస్తున్నారన్న సమాచారంతో అక్కడికి వెళ్ళిన బ్లూ కోల్ట్ కానిస్టేబుల్స్ తో దురుసుగా ప్రవర్తించిన డీజే ఓనర్ మహమ్మద్ సల్మాన్ అలియాస్ చోటు పై మందమర్రి ఎస్సై చంద్రకుమార్ కేసు నమోదు చేసి డీజే ను సీజ్ చేశామని తెలిపారు. ఎవరైనా నిషేధాజ్ఞలు ఉల్లంఘించి బహిరంగ ప్రదేశంలో ముఖ్యంగా వివాహ భరాత్ లలో డీజే సౌండ్స్ వాడినట్లయితే డీజే యజమానులతో పాటు నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేయబడతాయని ఎస్సై చంద్ర కుమార్ హెచ్చరించారు.



# ముల్కనూరులో మంత్రి పొన్నం మార్నింగ్ వాక్

- ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న పొన్నం
- ఆటో కార్మికుల సమస్యలు పరిష్కారిస్తాం

**భీమదేవరపల్లి, విశాల భారతి:** మండలంలోని ముల్కనూర్ సొసైటీ బ్యాంక్ నుండి బస్టాండ్ వరకు శుక్రవారం రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్.. మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఒడితల ప్రణవ్ లతో కలసి మార్నింగ్ వాక్ చేసారు. రోడ్ మార్గంలో ప్రజలను, వ్యాపారులను కలుస్తూ ఆప్యాయంగా పలికరిస్తూ యోగ క్షేమాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన గ్రామ సభలో స్వీకరిస్తున్న దరఖాస్తులపై సందేహాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బంది గత నాలుగు నెలలుగా తమకు వేతనాలు అందడం లేదని మంత్రికి వినతి పత్రం అందించారు. బస్టాండ్ ప్రాంతంలో ఆటో కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు విని, ప్రభుత్వంతో మాట్లాడి ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఇందులో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, ఆదరి శ్రీనివాస్, నాయకులు కేతిరి లక్ష్మారెడ్డి, ఎంపీపీ అశోక్ ముఖర్జీ, చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్
# ఆధ్వర్యంలో మంత్రికి ఘన సన్మానం

**కల్వకుర్తి, విశాల భారతి:** రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి నివాసంలో ఘనంగా సన్మానించారు. నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లుల సంఘ అధ్యక్షులు జూలూరి రమేష్ బాబు, కోశాధికారి, కొల్లాపూర్ రైస్ మిల్లుల సంఘ అధ్యక్షులు ఆకుతోట నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రిని శాలువాలు పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ రైస్ మిల్లర్ల సంఘ సభ్యులు సాయిరాజ్, వజ్ర లింగం, శేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఖాతాదారుల సంతృప్తితోనే అభివృద్ధి

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ, విశాల భారతి:** ఖాతాదారులు సంతృప్తి చెందినప్పుడే బ్యాంకు పురోగతి సాధిస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో ఒక్క శాఖతో మొదలుపెట్టి అంచలంచలుగా కృషి పట్టుదలతో, ఖాతాదారులకు నమ్మకమైన సేవలందించి ఉమ్మడి నాలుగు జిల్లాల్లో 17 బ్రాంచులను విస్తరించడం వెనుక వారి కృషి, పట్టుదల, శ్రమ ఎంతో ఉంది అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఆర్థికంగా చేయూతనందించేందుకు రుణాలు అందించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నందుకు బ్యాంకు యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు. అనంతరం చైర్మన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ తమ బ్యాంకు 930 కోట్ల లాభాలతో నడుస్తుందని గృహ, వ్యాపార, విద్య, చిన్న తరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు రుణాలు తక్కువ వడ్డీకి అందిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా కోపరేటివ్ అధికారి నామ శ్రీధర్, స్థానిక కౌన్సిలర్ లంకల రమాదేవి నిరంజన్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కసినిడి జయప్రకాష్, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, గాదంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పాయం

**అశ్వాపురం, విశాలభారతి :** అంబేద్కర్ యూత్ అశ్వాపురం మండలం మల్లెలమడుగు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ మండల నాయకులు క్రీడాభిమానుల సహకారంతో పినపాక నియోజకవర్గ స్థాయి 13వ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ను ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ, క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయని అన్నారు. యువత క్రీడల ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. నైపుణ్యం గల క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహించే విధంగా అండగా ఉంటామని అన్నారు. మారుమూల ఏజెన్సీ జిల్లా అయినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యువత క్రీడల్లో చక్కటి నైపుణ్యం ఉంటుందని వారి నైపుణ్యాలను నిరంతరం సాధన ద్వారా క్రీడ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని క్రీడాకారులకు ఏజెన్సీ జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం కొట్టినపిండి అని అన్నారు. ముందు నుండి ఒక చక్కని ప్రణాళికతో ప్రయత్నిస్తే క్రీడల్లో కూడా బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవచ్చని తద్వారా రాష్ట్రానికి వారి కుటుంబానికి సమాజానికి సేవ చేయవచ్చు అని అన్నారు. ఇంతటి చక్కటి టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న మల్లెలమడుగు అంబేద్కర్ యువతను మెచ్చుకున్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని గెలుపోటములతో సంబంధం లేకుండా స్నేహపూర్వాక వాతావరణంలో ఆటల్లో పాల్గొనాలని సూచించారు. ఈ టోర్నమెంట్ కు సహకరించిన సహచర నాయకులకు ప్రజాప్రతినిధులకు క్రీడాభిమానులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ, కమటం నరేష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాది కేశవరెడ్డి పాల్గొన్నారు.



# ఎంపీ రంజిత్ రెడ్డికు శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చేవెళ్ల పార్లమెంటు సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి శేరిలింగంపల్లి హఫీజ్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ..రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా మరో మారు రంజిత్ రెడ్డి ఘన విజయం సాధించి ప్రజలకు మరింత విస్తృతంగా తన సేవలను అందించాలని ఆయన ఆకాంక్షించారు.



# ఎన్నికల వేళ తెరపైకి రామమందిరం

- మోదీని గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యం
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

**మోతె, విశాలభారతి:** సెంటిమెంట్ పేరుతో బిజెపి రాజకీయం చేసి లబ్ది పొందాలని చూస్తుందని, పార్లమెంటు ఎన్నికల వేళ అయోధ్యలోని రామమందిరాన్ని తెరపైకి తీసుకొచ్చారని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు విమర్శించారు. శుక్రవారం మోతె కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి మూడోసారి అధికారంలోకి రావాలని బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. అందులో భాగంగానే అయోధ్యలోని రామ మందిరాన్ని ముందుకు తెచ్చి దేశవ్యాప్తంగా క్యాంపియన్ చేస్తూ ప్రజలను సెంటిమెంట్తో మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ఖూని అవుతుందని అతని స్వంత ఎజెండా అమలవుతుందని చెప్పారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే బాష, ఒకే ఆహారం లాంటి విధానాలను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న బిజెపిని గద్దె దించేందుకు ఇండియా కూటమి ఏర్పడిందని, ఇప్పటికే ఈ కూటమి అనేక సమావేశాలు జరిపి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే విషయంపై చర్చలు జరిపినట్టు తెలిపారు. ఇండియా కూటమిలో ఉన్న అన్ని పార్టీలు సమన్వయంతో ముందుకెళ్తున్నాయని బిజెపిని ఓడించడమే లక్ష్యంగా ఇండియా కూటమి పనిచేస్తుందని చెప్పారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు చర్లపల్లి మల్లయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శిదోస పాటి శ్రీను,నాయకులుజంపాల స్వరాజ్యం,అండం వెంకటమ్మ, తురక నాగమ్మ, చర్లపల్లి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

**సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి**

**రామన్నపట, విశాలభారతి:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో వెల్లంకి ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మరియు రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని కలగ చేస్తాయని, గ్రామంలోని యువకులంతా ఉత్సాహంగా పాల్గొని ఈ యొక్క క్రీడోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆవనగంటి నాగేష్,ఎడ్ల నరేందర్ రెడ్డి,ఆయిటి పాముల పెద్దులు, కనతాల శశిధర్ రెడ్డి, ఎర్రోళ్ల నరసింహ,తాటిపాముల కిరణ్,గంజి భాస్కర్,ఆవనగంటి ప్రవీణ్, మధు, క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**పినపాక, విశాలభారతి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే వికసిత్ భారత సంకల్పయాత్ర చేపట్టినట్లు ఆర్ఎస్సిటిఐ నిర్వాహకులు నవీన్ బాబు తెలియజేశారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ వద్ద ప్రజలకు ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా భారతదేశంలో ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రతిబింబించేలా అవగాహన కల్పించారు. గిరిజనులు, ఆదివాసీల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు, చర్యలను వివరించారు. బ్యాంకింగ్ ,పోస్టల్ సేవల సైతం ఈ కార్యక్రమంలో వివరించారు. ఎస్బిఐ, ఆర్ఎస్సిటిఐ ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ వివరాలను వివరించారు. అనంతరం క్యాలెండర్లు, వికసిత భారత్ పాంప్లెట్లు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ అనిల్, పోస్టల్ సిబ్బంది దీక్షితులు, శ్రీరామ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు నాయకులు శ్రీనివాసరెడ్డి ,పెద్దా చారి, ఐకెపి వివోఏలు, గ్రామస్తులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను విక్రయిస్తే కఠిన చర్యలు

**పినపాక తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్**



**పినపాక, విశాలభారతి :** ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు,ప్రజా పాలన దరఖాస్తు ఫారాలు స్వీకరించే వేదిక వద్దనే అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జిరాక్స్ కేంద్రాల వద్ద, మీసేవ సర్వీసు కేంద్రాల వద్ద కొనుగోలు చేయవద్దని పినపాక మండల తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమయపాలన పాటిస్తూ ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలలో అధికారులు అందుబాటులో ఉన్నారని, ప్రజలు ప్రజాపాలన దరఖాస్తులు నింపే క్రమంలో ఏమైనా సలహాలు సూచనలు కావాలన్నా ప్రజాపాలన కేంద్రంలో ఉన్న "హెల్ప్ డెస్క్" వద్ద నిర్భయంగా అధికారులను సంప్రదించి, ప్రజాపాలన దరఖాస్తులను పూరించి, అందజేయాలని తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపారు.



# పక్కాగా డేటా నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.**

సూర్యాపేట, విశాలభారతి: అభయహస్తం 6 దరఖాస్తుల డేటా ఎంట్రీ 12వ తేదీ కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు దరఖాస్తుదారుల పూర్తి సమాచారాన్ని పక్కాగా డేటాను నమోదు చేయాలన్నారు. పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా ఆపరేటర్లు ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమోదు చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు అందరూ ఈరోజు సాయంత్రం నుండి డేటా ఎంట్రీ ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జనవరి 12వ తేదీ నాటికి ప్రజా పాలన వెబ్సైట్లో అన్ని వివరాలు నమోదు చేసే విధంగా అధికారులు ఆపరేటర్లు కృషి చేయాలి అన్నారు. తాసిల్దారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు ,దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరిచిన వాటిని డేటా ఎంట్రీ అయిన తరువాత దరఖాస్తులు వేరొక రూములో జాగ్రత్తపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం డేటా ఎంట్రీ కొరకు 489 మంది బృందాలు డేటా ఎంట్రీ కొరకు అని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆన్లైన్లో ఒక్క దరఖాస్తు అప్లోడ్ చేసినందుకు ఐదు రూపాయలు చొప్పున చెల్లించడం జరుగుతుందని, పనిచేసే వారందరికీ అక్కడే భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు నమోదు చేసిన తర్వాత వచ్చే యూనిట్ నెంబర్ను రెడ్ పెన్నుతో దరఖాస్తుపై బాగాన వ్రాయాలన్నారు. దరఖాస్తు కుడి పక్కన డేటా ఎంట్రీ ఆపరేటర్ సంతకం చేయాలని కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రీ పక్కగా జరగాలన్నారు. ఈ డేటా ఆధారంగానే లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుంది అన్నారు. డేటా ఎంట్రీ లో ఎలాంటి తప్పులు జరిగినా లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని, జాగ్రత్తగా డేటా ఎంట్రీ చేయాలన్నారు. అనంతరం డేటా ఎంట్రీ ఆపరేటర్ల సందేహాలను జిల్లా కలెక్టర్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, వెంకట్ రెడ్డి, ఈడియం గఫార్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాపాలనపై దుష్ప్రచారం చేస్తే ఊరుకోము

**తొర్రూరు, విశాలభారతి:** ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేసేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాలలో దరఖాస్తులు తీసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలనపై బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అపోహలు సృష్టిస్తే ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ హెచ్చరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్ లతో కలిసి మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీ లపై అవగాహన లేని మండల ప్రజాప్రతినిధులు మాట్లాడుతున్న తీరుపై స్వంత బిఆర్ఎస్ పార్టీ వారే బహాటంగా విమర్శిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు పరస్తామని ఇచ్చిన హామీలలో ఇప్పటికే రెండు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేనని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మంత్రి హోదాలో ఉన్న మీ నాయకుని పాలకుర్తి ప్రజలు మట్టి కరిపించి, తిరస్కరించి ఇంటికి పంపిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల్లో మార్పు రావటం లేదని విమర్శించారు. అహంకారంతో ప్రభుత్వంపై బురద చల్లడం సరైంది కాదన్నారు. గత 10 ఏళ్లలో ఇచ్చిన ఒక్క హామీ నేరవేర్చని మీరు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ప్రజా ప్రభుత్వం పై అనుమానాలు ఉన్నాయనిడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, నకరికంటి కొమరయ్య, అలువాల సోమయ్య, ధర్మారపు మహేందర్, వేల్పుల రామచందర్, ధర్మారపు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనతో ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలి

**మండల ప్రత్యేక అధికారి తిరుపతి**

**మోతె, విశాలభారతి:** మండల స్థాయి అధికారులు ప్రజా పాలనతో ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలని మండల ప్రత్యేక అధికారులు తిరుపతి మాధవ రెడ్డి లు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అరు గ్యారంటీ లతో ప్రజా పాలన నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. శుక్రవారం మండల కేంద్రం తో పాటు కొత్తగూడెం తుమ్మల పల్లి హుస్సేనాబాద్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయ హస్తం అరు గ్యారంటీ ల గ్రామ సభలలో వారు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం అధికారులు సమన్వయంతో పని చేసి లబ్ధి దారులు ఇచ్చే ప్రతి దరఖాస్తు ను సరిగ్గా చూసుకొని తిసుకోవాలని తప్పులు లేకుండా చూడాలని ప్రజా పాలన పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి అరు గ్యారంటీ లను అందుకునే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ నెల అరు వరకు దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాలని ప్రతి చివరి ఇంటికి లబ్ధి చేకూరే విధంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దర్ యన్ టి ప్రకాశ్ రావు, యంపిడిఓ హరిసింగ్, డిప్యూటీ తహసిల్దార్ సోమపంగు, సూరయ్య హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ, సీనియర్ అసిస్టెంట్ రాధా కుమారి, తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ వేముల నరేష్, పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# జీవన ఎరువులు అభివృద్ధి చేయాలి

**మోతె, విశాలభారతి:** రైతులు జీవన ఎరువులు అభివృద్ధి చేయాలని వ్యవసాయ శిక్షణ విద్యార్థులు అన్నారు.ర శుక్రవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన రైతుల అవగాహన కార్యక్రమంలో వేరు శుద్ధి విత్తన శుద్ధి పద్ధతుల పై అవగాహన కల్పిస్తూ.. జీనోమ్ ఉత్పత్తి వర్మికంపోస్ట్ తయారీ విధానం వాటి ఉపయోగాలు సేంద్రియ ఎరువులు వాడకం వల్ల పంట దిగుబడి అధిక లాభాల కలుగుతాయని వివరించారు .ఈ కార్యక్రమంలో సుప్రియ , మంజుష నేహా భట్, నేహారెడ్డి, వర్షిత, లాస్య బిందు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. తొర్రూరు మండలంలోని నాంచారి మడూరు, వెలికట్ట, వెంకటాపురం గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని తహసిల్దార్ వినోద్ కుమార్ తో కలిసి ఎంపీపీ, జెడ్పీటీసీలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పేదలకు వరం అభయ హస్తం పథకాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు.

ప్రజాపాలన సభల్లో దరఖాస్తు ఇవ్వలేక పోయిన వారు జనవరి 6వ తేదీ తర్వాత తహసిల్దార్ కార్యాలయాల్లో అందజేసి రశీదులు పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్,ఎస్సై జగదీష్,ప్రత్యేక అధికారి శోభన్ బాబు, ఎంపీవో గౌస్, సర్పంచులు గుంటుక యాదలక్ష్మి, పోసాని పుష్పలీల, శీలం లింగన్న గౌడ్,ఎంపీటీసీ కుంభం సుకన్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ కిసాన్ సేల్ ఉపాధ్యక్షుడు కాందాడి అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పింగిలి ఉష, ఆర్ఐ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TUTF) 2024 సంవత్సరం వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌లను సూర్యాపేట జిల్లా విద్యాశాఖాధికారి కె.అశోక్, సెక్టోరియల్ అధికారి యర్రంశెట్టి రాంబాబు శుక్రవారం సూర్యాపేటలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ టీయూటీఎఫ్ సంఘ సభ్యులు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటుగా,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు దామెర శ్రీనివాస్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊట్కూరి జానకి రాములు,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యర్రంశెట్టి చలమంద రావు,జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కస్తూరి కిషన్ ప్రసాద్,మామిడి అరవిందు,గౌరవ అధ్యక్షులు గన్న శ్రీనివాస్,ఆర్థిక కార్యదర్శి నోముల వెంకన్న,సహాధ్యక్షులు దంతాల జవహర్,నక్కపోతు శ్రీనయ్య,రామ మోహనా చార్యులు,కార్యదర్శులు మహ్మద్ షఫి శ్రీనివాస చారి,అక్కినపల్లి శ్రీనివాస రావు,అకడమిక్ కమిటీ కన్వీనర్ కటకం నరసింహ స్వామి, జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి సారగండ్ల మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.





# పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సీట్లు సాధిద్దాం

**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ స్థానాలు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ శుక్రవారం లోక్‌సభ ఎన్నికల సన్నాహాక సమావేశాల్లో భాగంగా తెలంగాణ భవన్ లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ప్రతినిధులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాజీ మంత్రులు హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి,పట్నం మహేందర్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, ప్రతి ఒక్కరూ సైనికుడి లాగా సమిష్టి కృషి తో పని చేసి ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇవ్వాలని,కేసీఆర్ చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ల ఆదేశాలను, సూచనలు,సలహాలు తూచా తప్పకుండా పాటిస్తూ రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలు,శ్రీరామ రక్ష కార్యకర్తలేనని అన్నారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే గాంధీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కార్పొరేటర్లు, వార్డ్ మెంబర్లు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ వీసీని నియమించాలి



బాల్కొండ, విశాల భారతి: తెలంగాణ యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ ను నియమించాలని పిడిఎస్యూ భీమ్‌గల్ మండల కన్వీనర్ ఎం. నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఎయిడెడ్ కాలేజీలలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటికి పరిష్కారం చూపాలంటే రెగ్యులర్ వీసీని నియమించాలని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ ఎయిడెడ్ కాలేజీలలో అనుభవం లేని లెక్చరర్ లచే విద్యా బోధన జరుగుతుందని, విద్యార్థులకు సరైన బోధన లేకుండానే సెమిస్టర్ ఎగ్జామ్స్ కి సిద్ధం చేస్తున్నారన్నారు. వీసీ, రిజిస్ట్రార్ లు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని కాలేజీలలో తనిఖీలు చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికై ఇప్పటికైనా తెలంగాణ యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలని అన్నారు.



# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

**13వ వార్డు కౌన్సిలర్**
**వట్టె రేణుక జానయ్య యాదవ్**

**సూర్యాపేట, విశాలభారతి;** ప్రజా పాలనా కార్యక్రమాన్ని వార్డ్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక జానయ్య యాదవ్ కోరారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్ గాంధీనగర్ లో నిర్వహించిన ప్రజా పాలనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ఇల్లు లేని వారు, మహాలక్ష్మి పథకం ద్వారా వచ్చే 2500 రూపాయలు పొందడానికి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పొందడానికి అప్లికేషనులో ఉన్నటువంటి వాటికి సరైన సమాధానంతో నింపి ప్రతి ఒక్కరు అప్లై చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఈ సత్యారావు ,బి ఎస్పీ జిల్లా నాయకులు గండుమల్ల వెంకన్న,13వార్డు యూత్ అధ్యక్షులు బూర కిరణ్ గౌడ్, ఉప్పునూతల కోటేష్, వట్టె లింగరాజు, గుంటూరు విజయ్ గుగులోత్ సుమన్, సైదులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ కి బీసీ మంత్రి భరోసా అద్భుతం

**ఎంబీసీ జాతీయ కన్వీనర్**
**కొండూరు సత్యనారాయణ.**

**ముషీరాబాద్,విశాలభారతి :** తెలంగాణలోని గత ప్రభుత్వం రజకులు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికై నెలకు 250 యూనిట్లు ఉచితంగా ప్రవేశపెట్టిన విద్యుత్ పథకాన్ని కొనసాగిస్తున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడం అద్భుతమని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ పేర్కొన్నారు. రజకులు నాయి బ్రాహ్మణులకు పూర్తి భరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయం నుండి సత్యనారాయణ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉచిత విద్యుత్ కనెక్షన్ల లబ్ధిదారులు తెలంగాణలో 1,12,622 మంది విద్యుత్తు ను వాడుతున్నారని తెలిపారు. వీరికి గత సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న ఉచిత విద్యుత్ బకాయిల వలన లబ్ధిదారులకు కనెక్షన్లు కట్ చేయవద్దని సంబంధిత అధికారులకు బిసి మంత్రి ఆదేశించడం అభినందనీయమన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించడానికి 110 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసినందుకు



ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ మంత్రికి ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

# 'తుర్కయంజాల్ వైస్ చైర్మన్‌పై గుస్సా'



**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. వైస్ చైర్ పర్సన్ మార్పే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలోని ఓ వర్గం తిరుగుబాటుకు సిద్ధమైంది. శుక్రవారం స్థానికంగా ఉండే ఓ ఫామ్ హౌస్‌లో పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు అత్యవసరంగా లంచ్ మీట్ అయ్యారు. భూ కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుత వైస్ చైర్ పర్సన్‌ను మార్చడమే లక్ష్యంగా ఈ భేటీలో కౌన్సిలర్లు చర్చించినట్లు సమాచారం. వైస్ చైర్ పర్సన్‌పై అవిశ్వాసం పెట్టాలని అందరు కౌన్సిలర్లు ఏకాభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే తదుపరి వైస్ చైర్ పర్సన్‌గా ఎవరిని ఎన్నుకోవాలన్నదానిపై ఇంకా ఎలాంటి నిర్ణయానికి రాలేదని చెబుతున్నారు. ఈ సమావేశంలో కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, కొశికె ఐలయ్య, కుంట ఉదయ శ్రీ గోపాల్‌రెడ్డి, కాకుమాను సునీల్, బండారి బాలప్ప, కంబాలపల్లి ధన్‌రాజ్, రొక్కం అనితాచంద్రశేఖర్‌రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్‌రెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, కీర్తనావిజయానంద్‌రెడ్డి, భాగ్యమ్మ ధన్‌రాజ్, తాళ్లపల్లి సంగీతమోహన్‌గుప్తా, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, మేతరి అనురాధ దర్శన్, కొండ్రు మల్లేశ్, కోఆప్షన్ సభ్యులు కాకుమాను చిన్నయ్య పాల్గొన్నారు.



# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బేతెస్థ మినిస్ట్రీస్ సూర్యాపేట నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆ సంస్థ వ్యవస్థాపకులు మరియు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో మాజీ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్పహాడ్ మండల ఎంపీపీ నెమ్మాది బిక్షం, సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, బి.ఆర్.యస్ రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వర్లు,17వ వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహారాజ్,కౌన్సిలర్ లవకుశ,పాస్టర్ వి.పిలిఫ్, పాస్టర్ హోసన్నా, మామిడి తిరుమలేష్, దున్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# సేవలే ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా చేస్తాయి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**

**షాద్ నగర్,విశాలభారతి:** మనం చేసిన సేవ కార్యక్రమాలు మనను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా చేస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలం వేములనర్వ గ్రామంలో కీర్తిశేషులు తుక్కుగూడ నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు తుక్కుగూడ ఆనంద్ రెడ్డి 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆలయ నూతన ముఖద్వారాన్ని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని గ్రామాల్లో రాజకీయ చిచ్చు రగల్చకుండా కలిసిమెలిసి ప్రజలు సహజీవనం చేయాలని, సంపాదించిన సంపాదనలో కొంత గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేయడం అభినందనీయమని అన్నారు.గ్రామాల్లో ప్రజలు సంఘటితంగా ఉండాలని, ఐక్యత ఉన్న గ్రామాల్లో కొంతమంది తమ స్వార్థం కోసం రాజకీయాలు చేస్తూ ఉంటారని వారి ఉచ్చులో పడొద్దని హితవు పలికారు. కార్యక్రమంలో జెడ్పిటిసి విశాలశ్రవణ్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం,గ్రామ సర్పంచ్ మంజులమల్లేష్,నాయకులు కర్ణాకర్ రెడ్డి, గిరిధర్ యాదవ్, పల్లె ఆనంద్ కుమార్,సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రమేష్, కోడూరు రాములు పాల్గొన్నారు.



# ప్రతి గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందజేస్తాం

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్**
**వి.జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణలోని ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని శేరులింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో పర్యటించి ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని ప్రజాపాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని తెలిపారు. ప్రజా పాలన కేంద్రాలను ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను సంబంధించిన అన్ని రకాల పత్రాలు అందుబాటులో ఉంచి వాటికి సంబంధించిన అధికారులు సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని, ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాగేశ్వరరావు శ్రీను సత్యం వీరారెడ్డి, మహిళా నాయకులు ప్రేమ,లక్ష్మి,వినీత,శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకి సంక్షేమ పథకాలు

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు**
**రాపాక సత్యనారాయణ**

**పాలకుర్తి, విశాల భారతి:** అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు గిరాగని కుమార స్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండలం రాఘవాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని వారు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అధికారం చేపట్టిన రెండు రోజుల్లోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పించామని, అలాగే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని అన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా అన్ని హామీలను నెరవేరుస్తామని అన్నారు. మాట ఇస్తే కట్టుబడి పని చేయడం కాంగ్రెస్ పార్టీ నైజమని, ఏ ఒక్క హామీని కూడా వదిలిపెట్టకుండా అమలు చేస్తామని అన్నారు. ఈ క్రమంలోనే ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని, ఇందుకోసం అధికారులే ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులు తీసుకుంటున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవాపురం సర్పంచ్ సోమ శ్రీను, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల్ల ఆది నారాయణ, గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, ముస్కు శ్రీను, బత్తిని సురేష్, సోమ శ్రీకాంత్, నునావత్ హరి నాయక్ పాల్గొన్నారు.



# విద్యతోనే సాంకేతిక పరిజ్ఞానం

**ప్రిన్సిపాల్ బి.శంకర్ నాయక్**

**సూర్యాపేట, విశాలభారతి:** సృజనాత్మక విద్యతోనే సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుందని ఇమాంపేట ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి.శంకర్ నాయక్ అన్నారు. సైన్స్ ఫెస్ట్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ అదనపు సంచాలకులు ఆదేశానుసారం సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలను అధ్యాపక బృందంతో కలిసి తిలకించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను చూసి ఆ ప్రయోగాల పనితీరు విధానం వాటి వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అత్యంత పేద కుటుంబంలో పుట్టి చాలా కష్టపడి చదువుకుని, మిస్సైల్ మ్యాన్ గా ఎదిగి, ఆ తర్వాత ఈ దేశానికి రాష్ట్రపతి అయిన డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. నిత్యజీవితంలో విజ్ఞాన శాస్త్రం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అనంతరం సువేన్ ఫార్మా, జాన్యా ఫౌండేషన్ వారు సంయుక్తంగా సైన్స్ రంగోళి కార్యక్ర క్రమాన్ని నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సువేన్ ఫార్మా ప్రతినిధులు, జాన్యా ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# దివీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో దివీస్ లాబోరేటరీస్ లిమిటేడ్ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ జయంత్ కుమార్, గ్రామ సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చెకప్ లు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు దివీస్ సహకారంతో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరము నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులు డాక్టర్ చెప్పే సూచనలు పాటించి సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్యంతో పాటు చదువులలో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం అంజిరెడ్డి, వెంకటరెడ్డి ఉపాధ్యాయులు దివీస్ సిఎస్ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకట్ రాజు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్లపై పట్టింపేది...?

- పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్న అక్రమ షెడ్లు
- అక్రమ షెడ్లకు అనుమతులేవి..?
- ఇష్టానుసారంగగా వ్యవహరిస్తున్న అక్రమ షెడ్ ఓనర్స్
- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు..
- అమాయక ప్రజలపైనే మీ ప్రతాపమా..?
- మీకు దమ్ముంటే చర్యలు తీసుకోండి అంటూ స్థానికుల ఆగ్రహం





**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అక్రమ షెడ్ నిర్మాణాలకు శేరిలింగంపల్లి సర్కిల్ 20 శేరిలింగంపల్లి,కొండాపూర్ డివిజన్ లు అడ్డాగా మారాయి. అడిగే వారు లేక అక్రమ షెడ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.పట్టించుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడక పోవడంతో అక్రమార్కుల ఆగడాలు మితి మీరిపోతున్నాయి. అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ షెడ్లకు ఆజ్యం పోస్తున్నారు. డివిజన్ పరిధిలోని డోయన్స్ కాలనీ,శిల్పావ్యాలీ,కాంతివనం,రాఘవేంద్ర కాలనీలలో ఎలాంటి అనుమతి లేకుండా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారుల మౌనంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా సర్కిల్ 20 కి కూతవేటు దూరంలోనే నాలుగు భారీ షెడ్ లు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ షెడ్లను నిర్మిస్తున్నప్పటికీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అధికారులు. సామాన్యుల ఇళ్ల నిర్మాణాలను కూల్చేస్తున్నారు కానీ,డబ్బు,అధికార బలం ఉన్న నిర్మాణా దారుల వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.

**-కాసులు ఇస్తే అనుమతులతో పనిలేదు...?**

ఎలాంటి నిర్మాణమైన చక చక కానియేచ్చు.ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తాం అంటూ బుకాయిస్తారు.భవిష్యత్తులో తమకు ఎలాంటి ఇబ్బంది రావద్దు అనే దూరదృష్టితో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి మమా అనిపిస్తారు. చర్యలు ఏవి..? అని ప్రశ్నిస్తే మాత్రం నోటీసులు ఇచ్చాం, టాస్క్ ఫోర్స్ కు తెలియజేశాం, ఇక మా చేతులో ఏమీ లేదు అంటూ తప్పించుకుంటారు. కానీ నిరుపేదలు,బలహీనులపై మాత్రం ప్రతాపం చూపించి ముందు వెనుక చూడకుండా కూల్చివేతలకు దిగుతారు. ఇది శేరిలింగంపల్లి జంట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్న నిర్వాహకం.

**-జనావాసాల మధ్య అక్రమ షెడ్లు,గోదాంల నిర్మాణం**

సాధారణంగా భవన నిర్మాణానికి జీ ప్లస్ టూ అనుమతులు లేదా జీ ప్లస్ ఫైవ్ అనుమతులు జారీ చేస్తారు. జనావాసాల మధ్య భారీ గోదాంలు లేదా షెడ్లు నిర్మాణం చేసేందుకు మాత్రం ఎటువంటి అనుమతులు జారీ చేయరు. కానీ శేరిలింగంపల్లి సర్కిల్ 20 పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో 2 సర్కిల్ 20 ఎదురుగా వంద ఫీట్ రోడ్లో ఓ వ్యక్తి భారీ షెడ్డు నిర్మాణం చేపట్టాడు. ఇదే నిర్మాణానికి పక్క మరో వ్యక్తి మరో భారీ షెడ్డును నిర్మిస్తున్నాడు.ఇంత భారీ ఎత్తున అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారి తీస్తోంది.

**సర్కిల్ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే...**

సర్కిల్ కార్యాలయానికి కూతవేటున దూరంలోనే ఉన్న శిల్పా వ్యాలీ కి వెళ్లే వంద ఫీట్ల ప్రధాన రహదారిలో భారీ ఎత్తున పెద్ద షెడ్ల నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. కాగా నిర్మాణాలపై ఫిర్యాదులు అందుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు లైట్ తీసుకుంటున్నారు.కొద్ది రోజులు ఆగిన ప్రస్తుతం పూర్తయ్యే దశలో ఉండటం గమనార్హం.నోటీసులు ఇచ్చి హెచ్చరికలు చేసినా ఆ నిర్మాణాలు కొనసాగుతున్నయంటే వ్యవహారం ఏ రీతిలో జరిగి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

**నోటీసులు ఇచ్చి మమా అనిపిస్తారు..**

అక్రమలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి సదరు నిర్మాణాలకు ముందస్తుగా టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇస్తారు.నోటీసు సమయం పూర్తయినప్పటికీ సరైన రీతిలో నిర్మాణదారుల నుంచి స్పందన రాకపోతే ఆ నిర్మాణాన్ని కూల్చేయాల్సిందిగా టాస్క్ ఫోర్స్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్తారు.కానీ ఇక్కడ అక్రమ నిర్మాణాల విషయంలో తమ తప్పు ఏమీ లేదు అనిపించుకునే విధంగా మాత్రమే టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు పని కానిస్తున్నారు.కానీ సదరు నిర్మాణాన్ని పూర్తిగా ఆపేయడం గాని లేదా కూల్చివేసే దిశగా గాని అడుగులు వేయడం లేదు. అక్రమ నిర్మాణాలపై ఏం చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నిస్తే వారి నుంచి వచ్చే మొదటి సమాధానం చూస్తాం.. పరిశీలిస్తామని, నోటీసులు ఇచ్చామని టాస్క్ ఫోర్స్ అధికారులకు సిఫార్సు చేశాం అని మాత్రమే తప్ప మరో విషయం ఉండదు.

**భవిష్యత్తులో ప్రమాదాలు తప్పవు..**

జనావాసాల మధ్య అక్రమ షెడ్లు, గోదాంలు నిర్మించి వివిధ కార్యకలాపాలకు వినియోగిస్తే సికింద్రాబాద్ లో జరిగిన అగ్ని ప్రమాదం తరహాలో భవిష్యత్తులో అదే తరహా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అనుమతులు తీసుకొని భారీ నిర్మాణాలు చేపట్టిన భవనాల్లోనే సరైన జాగ్రత్తలు పాటించకపోవడం ప్రమాదాలకు దారితీస్తోంది. అలాంటి సందర్భంలో ఇలా అక్రమంగా నిర్మించిన షెడ్ల నిర్మాణాల పట్ల ఏమాత్రం జాగ్రత్తలు తీసుకుంటారో తెలియదు. ఇలాంటి తరుణంలో ఎక్కడికక్కడ గోదాంలు షెడ్ల నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉంది.

**పేదలు.. బలహీనులపై మాత్రం ప్రతాపం..**

కఠిన చర్యలు తీసుకునే విషయంలో శేరిలింగంపల్లి సర్కిల్ 20, టౌన్ ప్లానింగ్ అధికారులపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. ప్రమాదకరంగా గోదాంలు, షెడ్ల నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు పేదలు,బలహీనులు చేసుకుంటున్న నిర్మాణాలపై ఉక్కు పాదం మోపే ప్రయత్నం చేస్తున్నారంటూ విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి,నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.







# ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల ప్రగతికి సోపానాలు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**

షాద్ నగర్,విశాలభారతి: కార్పొరేట్ విద్య పాల బుగ్గల చిన్నారుల మెదడుపై మోయలేని బరువు మోపుతున్నాయని ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల ప్రగతికి సోపానాలుగా నిలుస్తునాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలకేంద్రంలో మన ఊరు మన బడి, ఎన్ ఆర్ జి ఎస్ నిధులు 77.92 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో కార్పొరేట్ విద్య మూలంగా విద్యార్థులకు పాఠశాల,ఇల్లు తప్ప మరేమి తెలియని పరిస్థితి నెలకొందని,రాను రాను విద్యార్థులు ఆటపాటలకు,పల్లె వాతావరణంకు దూరమైతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులు విద్యార్థి జీవితానికి సరైన మార్గదర్శకులన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి విశాలశ్రవణ్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం,సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి,నాయకులు ,నాయకులు కర్ణాకర్ రెడ్డి, గిరిధర్ యాదవ్, పల్లె ఆనంద్ కుమార్,సురేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రమేష్, కోడూరు రాములు తదితరులు పాల్గొన్నారు.






# చదువు ఎంతో.. క్రీడలు అంతే అవసరం

**కే వెంకన్న విద్యాసంస్థల చైర్మన్ కోరే వెంకన్న..**

**హైదరాబాద్,విశాలభారతి:** విద్యార్థులకు చదువు ఎంత అవసరమో ఆటపాటలు క్రీడలు అంతే అవసరమని కే వెంకన్న విద్యాసంస్థల చైర్మన్ కోరే వెంకన్న పేర్కొన్నారు.విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. శుక్రవారం కే వెంకన్న తార్నాక బాలనగర్ చింతల్ ఇన్స్టిట్యూషన్స్ 4వ వార్షికోత్సవ కార్యక్రమం తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరే వెంకన్న హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న గ్రూపు ఏదైనాప్పటికీ విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులు ఆటపాటలు క్రీడల్లోని తమ ప్రతిభను ప్రదర్శించి అందరి మన్ననలు పొందాలని తెలిపారు.విద్యార్థులు ముఖ్యంగా విద్యార్థి దశ నుండి సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ఆటపాట కార్యక్రమాలతో హోరెత్తించారు.ముగింపు కార్యక్రమంలో క్రీడా ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కే వెంకన్న కళాశాలల అకాడమిక్ హెడ్ సునీల్ కుమార్ బాదల్,ప్రిన్సిపల్స్ కే.రాంబాబు,రఘురాం రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కే.రాజేష్ తోపాటు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసు కమీషనర్ అవినాష్ మహంతి సైబరాబాద్ పోలీసు సిబ్బందితో కలిసి సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ ఆవరణ లో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల్లో సైబరాబాద్ లిమిట్స్ లో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా జిరో యాక్సిడెంట్ డే గా నిలిచిందన్నారు.

మానవ వనరులు,ఇతర వనరులను పూర్తి స్థాయిలో ప్రజా సేవకు ఉపయోగించాలన్నారు. ఉద్యోగులు తాము నిర్వర్తిస్తున్న విధుల పట్ల పూర్తి నిబద్ధత,అంకిత భావం కలిగి ఉండాలన్నారు.జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి ఎస్పి ర్యాంక్ అధికారి వరకు అందరూ తమ విధుల ప్రాముఖ్యతను గుర్తించి శ్రద్ధ, అంకిత భావంతో పని చేయాలన్నారు.ఈ వేడుకల్లో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ నారాయణ్ నాయక్, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు,శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, మేడ్చల్ డీసీపీ శబరీష్, డీసీపీ అడ్మిన్ రవి చందన్ రెడ్డి,




రాజేంద్రనగర్ ఏడీసీపీ రష్మి పెరుమాళ్,మాదాపూర్ ఏడీసీపీ నంద్యాల నరసింహ రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సిఎస్‌డబ్ల్యు ఏడీసీపీ శ్రీనివాస్ రావు,ఇతర ఏడీసీపీలు,ఏసీపీలు,సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, పోలీసు సిబ్బంది మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కుల గణన చేయాలి

**అవులూరి సత్యనారాయణ**

**భద్రాచలం, విశాలభారతి:** జనాభా లెక్కల సేకరణలు వెనుకబడిన కులాల గణన చేయలేదని ఎస్సీ ఎస్టీ లాయర్ అసోసియేషన్ అధ్యక్షులు అవులూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1872 నుండి 1932 వరకు దాదాపు 6 దశాబ్దాల పాటు దేశంలో నిర్వహించిన జనాభా లెక్కల సేకరణలో వెనకబడిన కులాల ఆర్థిక సామాజిక లెక్కలు కూడా భాగంగా ఉంది అని ఆయన అన్నారు. స్వాతంత్రం అనంతరం చేపట్టిన జనాభా లెక్కల సేకరణలో ఎస్సీ ఎస్టీ కులాలకు తప్ప వెనకబడిన బీసీలకు కుల గణన జరగకపోవడం వలన వెనుకుపాటుతనానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణన జరగకపోవడం వలన బీసీలు కాని వారు కూడా బీసీ కుల సర్టిఫికెట్ ఉంది రిజర్వేషన్ పొందుతున్నారని ఆయన అన్నారు. అసలైన బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. స్పష్టమైన లెక్కలు లేకపోవడం వలన బీసీ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని ప్రభుత్వాలు ఎన్ని మారిన బీసీలకు కుల గణన జరగకపోవడం వలన ఆర్థికంగా సామాజికంగా నష్టపోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం బీసీ కులగనన తక్షణమే జరపాలని బీసీల్లో వెనకబడి ఉన్న వారిని గుర్తించి ఉద్యోగాల కల్పన ఆర్థిక పరిపుష్టి ఉపాధి రంగాల్లో సమన్యాయం చేయాలని కులగనన జరిగితే తప్ప బీసీలకు న్యాయం జరగదని తక్షణమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల అభివృద్ధి కోసం వెంటనే కుల గణన జరిపి అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రణాళిక బద్ధంగా వెనుకబడిన తరగతులకు న్యాయం జరిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నకిరేకల్, విశాలభారతి:** పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు టిఎస్ చిట్యాల మండల శాఖ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అంబటి సత్తయ్య, యానాల ప్రతాపరెడ్డి, మిద్దెల శ్రీధర్ ఏదుల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గుండాల గ్రామ సభ

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుండాల ఎంపీటీసీ, గొంగడి వెంకటరామిరెడ్డి**



**భద్రాచలం, విశాలభారతి:** ఎటపాక మండలం గుండాల కాలనీలో సర్పంచ్ గుండి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరైనారు. గుండాల ఎంపిటిసి మాట్లాడుతూ, ఈ గ్రామ సభ లో బాలల గ్రామసభ, నీ ఉద్దేశించి మాట్లాడుతూ, బాలల యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం, మరియు విద్యాపరంగా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి, ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల గురించి తెలిపారు. మహిళా గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి, వారిని ఆర్థికంగా ఏ విధంగా మన ప్రభుత్వ పథకాల ద్వారా, ఏ విధంగా లబ్ధి చేకూరింది అనే విషయాన్ని తెలియపరిచారు. ఆర్థిక స్వాలంబన దిశగా, మహిళలను అగ్ర భాగాన నిలుపుతూ, మహిళలకు పెద్ద తాంబూలాన్ని వేసి, ఆసరా కానివ్వండి, చేయూత కానివ్వండి, అమ్మ ఒడి కానివ్వండి, అంతేకాకుండా ఈరోజు 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు కానివ్వండి, స్థానిక సంస్థల కోటాలో కూడా 50 శాతం పదవులను కట్టబెట్టినటువంటి ఘనత మన ముఖ్యమంత్రి అని తెలిపారు. తర్వాత జరిగిన జనరల్ గ్రామ సభలో జమ ఖర్చులకు సంబంధించినటువంటి లెక్కలను సెక్రటరీ వెంకటేశ్వరరావు ప్రజలకు తెలపడం జరిగింది. ప్రజలకు ఉన్న సమస్యలను గ్రామ సభ ద్వారా స్వీకరించడం జరిగింది. ఈ గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ గుండి సీతా లక్ష్మి, ఉప సర్పంచ్ తోట శశి కుమార్, సచివాలయ కన్వీనర్లు, ఎర్ర గొల్ల నరసింహారావు, కాకాని సురేష్, ముత్తిపోయిన రాము, వార్డు మెంబర్ రేగలగడ్డ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు కీలకం

- పని చేయని సీసీ కెమెరాలు పునరుద్ధరిస్తాం
- ప్రజా రక్షణే ధ్యేయంగా మరిన్ని కెమెరాల ఏర్పాటు
- ఎస్పీ చందనా దీప్తి ఐపిఎస్



**నల్లగొండ, విశాలభారతి:** నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ అన్నారు.జిల్లాలోని అన్ని కమ్యూనిటీ పోలీసింగ్ నేను సైతం ద్వారా ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాల పనితీరుని పరిశీలించారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రధాన రహదారుల కూడలిలో, కాలనీలలో ఏర్పాటు చేసిన సిసిటీవీ కెమెరాలను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు. వీటిని ప్రతి ప్రాతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సిసి కెమెరాలు కీలకంగా మారుతున్నాయని, అనేక కేసులును ఛేదించడంలో, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసిటివి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించామని తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే గ్రామీణ ప్రాంతాలలో నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చన్నారు. సిసి కెమెరాలు నల్లగొండ పట్టణంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా కొన్ని చోట్ల పనిచేయడం లేదని అవి ఎన్ని పని చేస్తున్నాయి. ఎన్ని పని చేయడం లేదో ఆడిట్ చేసి రెండు మూడు రోజుల్లో వాటిని పునరుద్ధించడంజరుగుతుందని జిల్లాలో ని నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మరియు ఇతర మున్సిపాలిటీ ఏరియాలలో ఎక్కువ నిఘా కెమెరాలను అమర్చడానికి మరిన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
శనివారం, 06.01.2024
హైదరాబాద్





మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం 2024లో విడుదలవుతున్న భారీ అంచనాలున్న సినిమాల్లో ఒకటి. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల చేయాలని ముందునుంచి సన్నాహాలు చేశారు మేకర్స్. అయితే ఐదు చిత్రాలు పండగకు రావడంతో థియేటర్స్ రద్దీ ఏర్పడింది. ఈ క్రమంలో సినీ పరిశ్రమ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈగల్ చిత్రాన్ని వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నారు నిర్మాతలు. ఈ నేపథ్యంలో కొత్త రిలీజ్ డేట్ వెల్లడించారు. ఫిబ్రవరి 9న 'ఈగల్' చిత్రాన్ని గ్రాండ్ గా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు మేకర్స్. 'మన తెలుగు సినిమా సంక్షేమం కోసం ఒక అడుగు వెనక్కి వేస్తున్నాం. రావడంలో కొద్ది మార్పు, షాట్ & టార్గెట్ లో కాదు#ఈగల్ ఫిబ్రవరి 9, 2024 నుంచి'' అని మాస్ మహారాజా రవితేజ ట్వీట్ చేశారు. 'ఈగల్' కొత్త రిలీజ్ డేట్‌ను తెలియజేస్తూ..'బాగు కోసం బరిలో రద్దీ తగ్గించాం. మొండోడి మనసు పుట్టతేనె. సంక్రాంతి బరి నుంచి 'ఈగల్'ను ఫిబ్రవరికి తీసుకొచ్చాం. అందరూ చూడాల్సిన జనరంజక చిత్రం ప్రదర్శించడానికి అంతే మొత్తంలో థియేటర్లు కావాల్సి ఉంటుంది. దర్శకుడు, టీమ్ పనిని ప్రేక్షకులు చూసి మెచ్చుకోవడానికి ఇరుకులేని వేదిక, సమయం కావాలి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకున్నారు. మారింది తేదీ మాత్రమే మాసోడి మార్క్ కాదు'' అని ఓ పోస్ట్ లో తెలియజేశారు మేకర్స్.

## దేవరతో జాన్వీ ఏ రేంజ్‌లో అంటే...?



జాన్వీ కపూర్.. హీరోయిన్ గా సక్సెస్ లేకపోయినప్పటికీ అమ్మడికి గ్లామర్ విషయంలో మాత్రం స్టార్ హీరోయిన్ గా మంచి క్రేజ్ అయితే క్రేజ్ ఉంది. ఆమె ఎలాంటి ఫోటో పోస్ట్ చేసినా కూడా సోషల్ మీడియాలో నిమిషాల్లోనే ట్రెండింగ్ లిస్టు లోకి వచ్చేస్తాయి. అందం విషయంలో అయితే ఎలాంటి విమర్శలు అందుకోకుండా అమ్మడు తన ఫ్యాన్ ఫాలోవర్స్ ను పెంచుకుంటుంది. ఇక ఈ బ్యూటీ కి అసలు ఇంతవరకు ఒక్క సక్సెస్ కూడా ఎందుకు రాలేదు అనే సందేహాలు చాలానే వస్తూ ఉంటాయి. కానీ ఇప్పుడు ఆమె సరైన ట్రాక్ లోకి వచ్చినట్లుగా చెబుతోంది. అది కూడా దేవర సినిమాను ఒకవైపు పొగిడేస్తూనే మరొకవైపు తన పాత్ర పై కూడా అమ్మడు చాలా పాజిటివ్ గా రియాక్ట్ అయ్యింది. జాన్వి కపూర్ ఎప్పటినుంచో తెలుగులో మంచి సినిమా చేయాలని ఆలోచన ఉంది. ఇక ఇప్పుడు మొత్తానికి ఆమె దేవర సినిమాతో సరైన టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లుగా చిత్ర యూనిట్ ఇదివరకే స్పందించింది. ఇక రీసెంట్గా జాన్వికపూర్ కాఫీ విత్ కరణ్ షాలో దేవర సినిమాలోని తన పాత్ర గురించి తెలియజేసింది. పూర్తిస్థాయిలో మాట్లాడలేదు కానీ ఇంతకుముందు తన సినిమాలు తన క్యారెక్టర్లు ఒక లెక్క ఇప్పుడు చేయబోయే తంగం క్యారెక్టర్ మరొక్క లెక్క అనేలా స్పందించింది. దేవర సెట్లోకి వెళ్ళగానే ఒక మంచి క్యారెక్టర్ చేస్తున్నాను అనే భావన కలిగింది.



## 'భీమా' పవర్ ఫుల్ టీజర్ రిలీజ్

మాచో స్టార్ గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా' మేకర్స్ టీజర్ విడుదల చేసి ప్రమోషన్స్ ని కిక్ స్టార్ చేశారు. ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష తెలుగు డెబ్యు చేస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కెకె రాధామోహన్ లావిష్ గా నిర్మిస్తునారు. "యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత, అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్.. పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ , ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' అనే భగవద్గీత శ్లోకాల పవర్ ఫుల్ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. "ఈ రాక్షసుల్ని వేటాడే బ్రహ్మ రాక్షసుడు వచ్చాడ్రా 'అని బ్యాక్‌గ్రౌండ్‌లో వాయిస్ వినిపిస్తుంది. ఆ తర్వాత ఎద్దుపై కూర్చొని మ్యాసివ్, వైల్డ్ అవతారంలో పరిచయమయ్యారు గోపీచంద్. టీజర్ ఓపెనింగ్ ఆధ్యాత్మిక కంటెంట్ తో మునిలు, దుష్ట శక్తులు కనిపిస్తాయి. ఇది ఎలివేషన్స్‌తో ఆడ్రినలిన్‌పంపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. తర్వాత గోపీచంద్ పవర్ ఫుల్ ఎంట్రీ అద్భుతంగా ఆకట్టుకుంది. వీడియో సూచించినట్లుగా, ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆధ్యాత్మిక అంశాలతో కూడిన లార్జర్ దెన్ లైఫ్ కథగా వుంటుంది.

## 'కన్నప్ప'లో మంచు వారసుడి ఎంట్రీ



డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న 'కన్నప్ప' సినిమా మీదున్న అంచనాల గురించి అందరికీ తెలిసిందే. న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుని ఇటీవలే ఇండియాకు తిరిగి వచ్చింది కన్నప్ప టీం. తాజాగా కన్నప్ప నుంచి మరో అప్డేట్‌ను ఇచ్చారు మేకర్లు. ఇప్పటి వరకు ఈ చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, మోహన్ బాబు వంటి హేమాహేమీలు నటిస్తున్నారని ప్రకటించారు. ఇక ఇప్పుడు మంచు వారి నుంచి మూడో తరం కూడా ఈ కన్నప్ప సినిమాలో నటిస్తున్నారు. మోహన్ బాబు వారసుడిగా విష్ణు మంచు రాగా.. విష్ణు మంచు వారసత్వంగా అవ్రామ్ మంచు కన్నప్పతో ఎంట్రీ ఇవ్వనున్నారు. విష్ణు మంచు తన ఐదేళ్ల కొడుకు అవ్రామ్ సినిమా రంగ ప్రవేశాన్ని అద్భుతమైన దృశ్యకావ్యమైన 'కన్నప్ప'తో మొదలుపెట్టారు. టార్చ్ బేరర్, లెజెండరీ భారతీయ నటుడు డాక్టర్ ఎం.మోహన్ బాబు నుంచి మొదలుకొని ఈ చిత్రంలో మూడు తరాలకు చెందిన మంచు కుటుంబ సభ్యులు నటిస్తున్నట్టు అయింది. న్యూజిలాండ్‌లోని సుందరమైన ప్రకృతి దృశ్యాల నడుమ 90 రోజులు నిర్విరామంగా షూటింగ్ చేసిన సంగతి తెలిసిందే. అవ్రామ్ పాత్రకు కన్నప్పలో ఎంతో ప్రాధాన్యత ఉందని తెలుస్తోంది. తన కొడుకు ఇలా సినీ ఎంట్రీ ఇస్తుండటంపై విష్ణు మంచు స్పందించారు. 'ఈ 'కన్నప్ప' సినిమాకు నా జీవితంలో ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. నా కొడుకు అవ్రామ్ కీలక పాత్రలో నటించడం చాలా గర్వకారణం. ఇది కేవలం ఒక చిత్రం మాత్రమే కాదు. ఇది మా కుటుంబం యొక్క మూడు తరాల కలయికతో వస్తోన్న అరుదైన చిత్రం' అంటూ చెప్పుకొచ్చారు.

## 'నా సామిరంగ'లో మంగగా మిర్నా మీనన్



కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెన్ తో ఆసక్తిని రేకెత్తిస్తోంది. పోస్టర్‌లు, ఫస్ట్ టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ నా సామిరంగ నుంచి మంగ పాత్రలో మిర్నా మీనన్ ను పరిచయం చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో మిర్నా మీనన్ సంప్రదాయం ఉట్టిపడే చీరకట్టులో చాలా అందంగా కనిపించారు. మంచి ప్రేమకథ, స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్స్ కూడిన నా సామిరంగ సంక్రాంతికి పర్ఫెక్ట్ మూవీ. ప్రోమోస్ అన్నీ ప్రామిసింగ్ గా వున్నాయి.



## గ్లామర్ షోలో తగ్గేదేలే

ఇస్మార్ట్ శంకర్ తర్వాత నభా నటించిన సోలో బ్రతుకే సో బెటర్ విజయం సాధించింది. అల్లుడు అదుర్స్ చిత్రం నిరాశపరిచింది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత నభా మరో బిగ్ హిట్ కోసం ఎదురుచూస్తోంది. ఆ తరహాలో నభా కు మరో భారీ హిట్ పడితే స్టార్ లీగ్ లోకి ఎంటర్ కావడం ఖాయం. ఆ మధ్యన సోషల్ మీడియాలో సైలెంట్ గా ఉన్న నభా నటేష్ తిరిగి ఇంటెన్సిటీ పెంచింది. తాజాగా నభా నటేష్ షేర్ చేసిన ఫోటోలు చూస్తే కుర్ర హృదయాలు చెల్లాచెదురు కావాల్సిందే. గోల్డ్ కలర్ డ్రెస్ లో నభా నటేష్ కొంటెగా చూస్తూ హీట్ పుట్టిస్తోంది. ఆమె ఇస్తున్న ఫోజులు అదిరిపోయాయి. పెదవులు, నడుము సొగసుతో కుర్రకారు మతి పోగొడుతోంది. క్లీ వేజ్ షో తో డిఫరెంట్ ఔట్ ఫిట్ లో ఈ అమ్మడి అందాల ఆరబోతకు ఎంతటి వారైనా ఫిదా అవ్వడం పక్కా. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. కామెంట్ల బాక్స్ నింపేస్తున్నారు. ఇంతటి అందం కలిగి ఉన్న ఈ అమ్మడికి పాపం ఎందుకు సినిమాల్లో ఎక్కువగా ఆఫర్లు రావడం లేదో అర్థం కావడం లేదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కసిగా చూస్తూ కళ్లు చెదిరే ఫోజులు ఇవ్వడంలో తనకు తానే సాటి అని నభా మరోసారి నిరూపించుకుంది. ప్రస్తుతం మరిన్ని ఆఫర్స్ కోసం ఎదురుచూస్తోందీ ఈ అమ్మడు. మ్యాస్ట్రో తర్వాత నభా నటేష్ ఒక్క చిత్రంలోనూ నటించలేదు. గత రెండేళ్లుగా ఆమె ఖాళీగానే ఉంది. ఆమె క్యాలెండర్ లో 2022, 2023 ఖాళీ అనే చెప్పాలి. ఈ ఏడాది అయినా ఆమెకు ఆఫర్స్ వస్తాయేమో చూడాలి. అయితే నభా.. ఎన్టీఆర్, కొరటాల శివ సినిమాలో రెండో హీరోయిన్‌గా నటించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాటితో పాటు ప్రభాస్ రాజా డీలక్స్, రామ్ చరణ్ నెక్ట్స్ ప్రాజెక్ట్‌లో ఈ భామను తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారట. త్వరలో ఈ విషయమై అధికారిక ప్రకటన వస్తుందట.



## నవదీప్ 'లవ్, మౌళి' ఆడియో జూక్ బాక్స్ రిలీజ్

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత 'లవ్, మౌళి'గా సరికొత్తగా ప్రేక్షకులను పలకరించబోతున్నారు. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తో పాటు 'ద యాంథమ్ ఆఫ్ లవ్ మౌళి' సాంగ్ మంచి స్పందనను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేశాయి. ఈ ప్రమోషనల్ కంటెంట్ లో నవదీప్ డిఫరెంట్ గా కనిపించడంతో ఈ సినిమా నవదీప్ 2.Oగా అభిమానులు వర్ణిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ఆడియో జూక్ బాక్స్ ని మాస్ మహారాజా రవితేజ విడుదల చేసి చిత్రయూనిట్‌కు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ ఈవెంట్ లో ఈ చిత్ర పాటలను వినూత్నంగా విడుదల చేశారు. ఈ సినిమాలోని పాటలను ఎవరైతే పాడారో.. వారితోనే ఆ పాటను ఈ ఈవెంట్ లో పాడించి.. అదే పాటను వారిచేతే విడుదల చేయించారు. అనంతరం పాటలన్నీ కలిపి ఉన్న జూక్‌బాక్స్‌ని స్టార్ హీరో రవితేజ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. రవితేజ నటించిన 'ఈగల్' చిత్రంలో నవదీప్ ఓ కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. 'ఈగల్' ట్రైలర్ చూస్తుంటే.. నవదీప్ పాత్రకు ఈ చిత్రంలో చాలా ప్రాముఖ్యత ఉందనేది అర్థమవుతోంది. 'లవ్ ,మౌళి' సినిమాలోని పాటలను ఇలా వినూత్నంగా విడుదల చేయడం.. అలాగే మాస్ రాజా రవితేజగారు జూక్ బాక్స్ విడుదల చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని హీరో నవదీప్ అన్నారు.

## భారీ షెడ్యూల్ పూర్తి చేసుకున్న సత్యభామ



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "సత్యభామ". ఈ చిత్రంలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో నటిస్తోంది. "సత్యభామ" చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. గత నవంబర్, డిసెంబర్ లో శరవేగంగా షూటింగ్ జరుపుకుందీ సినిమా. "సత్యభామ" సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్ ను కంప్లీట్ చేశారు. 35 రోజుల పాటు సాగిన ఈ షెడ్యూల్ తో సినిమా చిత్రీకరణ 90శాతం పూర్తయ్యింది. ఈ షెడ్యూల్ లో హ్యూజ్ యాక్షన్ సీన్స్ చేసింది కాజల్ అగర్వాల్. ఫైట్ మాస్టర్ సుబ్బు ఆధ్వర్యంలో ఈ యాక్షన్ సీక్వెన్స్ లను తెరకెక్కించారు. కాజల్ గతంలో ఎప్పుడూ కనిపించని యాక్షన్ మోడ్ లో "సత్యభామ"లో కనిపించబోతోంది. కాజల్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ యాక్షన్ సీక్వెన్సులు కంప్లీట్ చేసింది. సినిమాలో ఈ పోరాట ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణ అవుతాయని టీమ్ నమ్ముతోంది. "సత్యభామ" బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేసి త్వరలోనే రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయబోతున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.